మీరు,
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
స్వర్ణోత్సవ సంచిక
రిజర్వు చేసుకొన్నారా?

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
నొప్పులకు దివ్యౌషధము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 276 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO గురువారం 8-1-1959 Reg No M 1118 6 పుటలు 7 నయాపైసలు

మూడేళ్ల పాటు బీడుపెట్టేవారి భూములు పంచాయితీల కైవసం

ఇస్తాంబుల్‌లో పెద్ద ప్రేలుడు

20 మంది మరణం

అనేకభవనాలు విధ్వంసం

ఇస్తాంబుల్, జనవరి 6: నేటికిక్కడ సంభవించిన ఒక ప్రేలుడులో కనీసం 20మంది అయినా మరణించి ఉంటారని భావిస్తున్నారు.

నగరమధ్యంలోని బాబియాలీ వీధిలో అనేక భవనాలపభవనాలే ఛిన్నాభిన్నమై పోయాయి. ఇస్తాంబుల్ పత్రికలకు యీ సమాచారం అందింది.

మరణించినవారు మరణించగా, యింకా అనేకమంది గాయపడారని బాటసారులు తెలియజేశారు.

ఒక పత్రికా కార్యాలయంలో పీపాన్ని కదుపుతూ ఉండగా, యీ ప్రమాదం జరిగిందని అనుకొంటున్నారు. ఈ భవనంలో కొంతభాగం కుప్పగా కూలిపోయింది. కొందరు పత్రికా రచయితలుగూడా గాయపడారు.

ఈ కార్యాలయానికి ప్రక్కన ఉన్న మరొకభవనం పూర్తిగా నేలమట్టం అయింది. ఇది కూలటంలో అనేకమంది అందులో యిరుక్కొని పోయారు. ఆ రోడు మీద పొతున్న ఒక బస్సుగూడా ధ్వంసమైపోయింది.

ఈ ప్రాంతంలోని అనేక హోటళ్లు బాగా దెబ్బతిన్నాయి. వాటి కిటికీలు కుదాపుకి లై అంతా దూరాన పోయి పడ్డాయి.

పెట్రోమాక్సు లైటు బద్దలై 5 గురి మృతి

బరోడావద్ద సంఘటన

బరోడా జనవరి 6: క్రిందటి ఆదివారం నాడు నగరం సివార్లలోని ఒక చిల్లర దుకాణంలో పెట్రోమాక్సు లైటు ఒకటి బద్దలై, అయిగురుగు మరణించారు. వీరిలో ఒక పసిపిల్లకూడా ఉంది. వీరంతా ఒళ్ళుకాలి మృతి చెందారు.

బాగా గాయపడ్డమరో పదిహేండు మందిని ఆస్పత్రిలో చేర్చారు దుకాణదారుడు, పెట్రోమాక్సు లైటును వెలిగిస్తూ ఉండగ యీ ప్రమాదం జరిగినట్లు తెలియ వచ్చింది.

అగ్నిప్రమాదంలో 7గురు

విమానికుల మృతి

పిరాక్యూజ్ (న్యూ యార్కు) జనవరి 6: విద్యా భ్యాసం కోసం, ఇక్కడికి వచ్చిన అమెరికా వైమానిక బలం వారిలో ఏడుగురు, అగ్ని ప్రమాదంలో చిక్కుకొని మరణించారు. సిరాక్యూజ్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థుల పడకగదిలో ఒకటి యీ మంటలకు ఆహుతి అయింది రెండు రోజుల క్రిందటే వీరిక్కడికి వచ్చారు.

ఈ ప్రమాదంలో కనీసం 18 మంది అయినా గాయపడి ఉంటారని భావిస్తున్నారు. వీరిలో కొంతమంది కిటికీలోనుంచి క్రిందికి దూకటంలో దెబ్బలు తగిలాయి.

సోంపేటలో 30 ఇళ్ళు దగ్ధం

సోంపేట, జనవరి 4 మొన్న శుక్రవారం ఇక్కడి పెదజాలారి వీధిలోని 30 ఇళ్ళు దగ్ధమైపోయాయి. స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొప్పాక వీరభద్రరావు ప్రయత్నంమీద బరంపురంనుంచి అగ్నిమాపక దళం వచ్చి నిప్పును ఆర్పివేసింది. లేకపోతే పండలకొలది ఇళ్ళు అగ్నికి ఆహుతి అయేవే. బరంపురం ఇక్కడికి 85 మైళ్లలో వుంది.

అధికారులు ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లిచూశారు

గొట్టపు బావులకు

లక్షరూపాయలు

హైదరాబాదు, జనవరి 7. తూర్పు కృష్ణా గోదావరి జిల్లాలలో 1958-59 సంవత్సరంలో 25 గొట్టపు బావులు తవ్వించటానికిగాను రైతులకు ఋణాలిచ్చేందుకు ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది. ఈ మొత్తం 1959 మార్చి 31 లోగా వాడుకోవటానికి లభిస్తుంది.



మూడవ తరగతి ప్రయాణీకులకు ఉద్దేశించిన క్రొత్తరకం రైలుపెట్టె. ఇందులో సామాన్లుకూడా ఉంచవచ్చు. దీనికి పెరంబూరులోని రైలుపెట్టెల కర్మాగారంలో రైల్వేల ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి జనవరి 8 న ప్రారంభం చేశారు.

మహర్షి అందజేసిన సృష్టి రహస్యాలను వెల్లడిచేయు రష్యా నిర్ణయం

పత్రికా విలేఖరుల గోష్ఠిలో సోవియట్ శాస్త్రజ్ఞుల ప్రకటన

"మెఛ్తా" ప్రథమప్రయోగమే సఫలమైంది

మాస్కో, జనవరి 6. రష్యా వదిలిన మహర్షి "మెఛ్తా" అందజేసిన సమాచారాన్ని విడదీసి శాస్త్రవిజ్ఞాన పత్రికలలో ప్రకటించి, ప్రపంచానికి అందజేయగలమని సోవియట్ శాస్త్రజ్ఞులు నేడు స్పష్టంగా ప్రకటించారు

"మహర్షి పంపిన సమాచారాన్ని విడదీయడానికిగాంతి కొలదీ కొలదీ పడుతుంది. ఆపని పూర్తికాగానే, ఆ సమాచారాన్ని ప్రకటిస్తాము" అని సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు ఉపాధ్యక్షుడు అలగాండెర్ డోవ్‌జేంకో అన్నారు.

ఇప్పుడు ఈ మహర్షి భూమికి 800000 కిలోమీటరు (497000 మైళ్ళు) దూరంలోను, చంద్రుడికి 500 000 కి లో మీటర్లు (310 000 మైళ్ళు) దూరంలోను వున్నదనికూడా ఈ తొలి ప్రత్యేక శేలియజేశారు

"మహర్షి ఇప్పుడు దాదాపు సూర్యునిచుట్టూ ప్రదక్షిణించడం నిమిత్తం తన కక్ష్యలో ప్రవేశించినట్లే చెప్పవచ్చు" అనికూడా ఆయన చెప్పారు.

మెఛ్తా ఊర్ధ్వ గతివిశేషాలు ప్రజలకు తెలియజేసే నిమిత్తం రష్యన్ శాస్త్రజ్ఞులు నేడు పత్రికా విలేఖరులతో గోష్ఠి నెరపారు. అందులో వారు ఈ విషయాలను వెల్లడిచేశారు ఇందులో పాల్గొన్న మరో సోవియట్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బాగ్రోవవోవ్ ఇల్లా తెలియజేశారు "చంద్రుణి ఈ మహర్షిధి తాకాలని మేము పెట్టుకోలేదు చంద్రమండలంలోకి ఈ మహర్షిధిని పంపించే దానికంటే, చంద్రగ్రహం సమీపంలో ఉంచి అన్వేషించేట్లు చేసే, ఎక్కువ సమాచారం అందుతుందని అనుకొని, అటు పోయేవిధంగా దాన్ని వదిలిపెట్టాము' మేము అనుకున్నది వాస్తవమని ఇప్పుడు ఈ మహర్షి వల్ల తెలిసిన సమాచారం వల్ల తేలింది."

ఇంతకుముందు ప్రయోగాలు లేవు

మహర్షిధి ప్రయోగంలో ఇదే తొలి ప్రయత్నమా, ఇంతకుముందు ఏ మన్నా ప్రయోగాలు జరిగాయా అని ఒకవిలేఖరి ప్రశ్నించగా ప్రొఫెసర్ బాగ్రోవవోవ్ ఇల్లా అన్నారు 'మహర్షి ప్రయోగాలలో ఇదే మొదటిది. ఇంతకుపూర్వం మేము ఎటువంటి ప్రయోగాలు చెయ్యలేదు విఫలం కాలేదు. మనుష్యులతో రాకెటు పంపేపని, తిరిగి దానిని భూమిమీదకు తెచ్చే ప్రయత్నాలలోగూడా, దాన్ని అలా తీసుకురాగలమన్న ధైర్యం కలిగినప్పుడే ప్రయోగం చేస్తాము లేకపోతే చేయ్యము.

ఇప్పుడు రష్యా వదిలిన మహర్షిధి చోదన అలాతం (రాకెట్) అని ఇంగ్లీషు సోవియట్ శాస్త్రజ్ఞుడు తెలియజేశారు.

ప్రఖ్యాత జ్యోతిశ్శాస్త్రవేత్త ప్రొఫెసర్ బోరిస్ సుకర్కా సీగూడా గోష్ఠిలో పాల్గొన్నారు. ఆయన ఇలా చెప్పారు: ఈ మహర్షిధి ఎప్పుడో భూమికి సమీపంలోకి వస్తుంది అప్పుడు దాన్ని అంతా మాడవచ్చు.

సూర్యమండలాది గమనంకూడా సాధ్యమే

"ఇప్పుడు సూర్యమండలాన్ని దాటిపోయే మహా అలాశాలను వదిలడం సాధ్యంకాదని తేలిపోయింది.

"భూమియొక్క తాడవలికి అంటే భూమియొక్క స్వంతి జేగాన్నిగమనించి, మహా అలాశాన్ని ఒక దిక్కుగా వదిలితే, దానికి ప్రశస్త వేగం లభిస్తుంది అంతే వేగంతో పోగల అలాశం సూర్యమండలాన్ని దాటి పక్షి త్రమండలంలో ప్రవేశించగల్గుతుంది."

ఈ నెలలో కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షుడు

పదవినుంచి విరమించాలని ఢేబర్ నిర్ణయం

అభయంకర్ నగర్, జనవరి 7: ప్రస్తుతం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఆ పదవినుంచి విరమించాలని అనుకుంటున్నందువల్ల, కొత్త అధ్యక్షుని ఎన్నికను గురించిన కార్యక్రమం ఏమిటో నేడు కాంగ్రెస్ కార్యవర్గం సభ్యులు చర్చించారు

ఈ కార్యక్రమం నికరస్వరూపం ఒకటి రెండురోజులలో ప్రకటితం అవుతుందని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పాటిల్ ఆలీ తెలియజేశారు.

కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జనవరి చివరికో, ఫిబ్రవరి మొదటికో పూర్తి కావచ్చునని గూడా ఈయన తెలియజేశారు.

కలకత్తా, జనవరి 7: శ్రీమతి పశోజినాయుడు కుమార్తె, పశ్చిమ బెంగాల్ గవర్నరు కుమారి పద్మజా నాయుడు కౌలాలు అయిన కుమారి లీలా మణినాయుడు నేటి ఉదయం రాజభవనంలో మరణించారు.

ఈమె వయస్సు 55 సం. విద్యాశాఖ శాఖలో పనాయ కార్యదర్శిగా ఈమె పనిచేసి క్రిందటి పంచవర్షీయ ఉద్యోగ విరమణచేశారు. ఈమె కొన్ని నెలలుగా గుండెజబ్బుతో బాధపడుతున్నారు

చికిత్సకోసం ఈమెను ఈమె తన సోదరివద్దకు వచ్చింది.

అధికోత్పత్తి ప్రబోధానికి మండలసంఘాల పాదయాత్ర

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం: తొడ్డనివారు ఎన్నికలలో పోటీకి అనర్హులు

అభయంకర్ నగర్, జనవరి 6: వ్యవసాయ ఉత్పత్తికి ఒక కనీస కార్యక్రమాన్ని అమలుజరుపటంలో ఉద్ధృతంగా ఒక ఉద్యమాన్ని కొనసాగించటం కోసం, ప్రతి మండల కాంగ్రెసుసంఘమూ గూడా, జనవరి 30 లగాయతు ఫిబ్రవరి 4 వరకు, పాదయాత్రలకు ఏర్పాటుచేయాలని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

పార్లమెంటు, రాష్ట్రశాసనసభల్లోని కాంగ్రెస్ సభ్యులు, అఖిలభారత కాంగ్రెస్ సంఘ సభ్యులు, స్థానిక సంస్థలలోని కాంగ్రెస్ వారు యీ కార్యక్రమాన్ని అమలు జరుపటంలో మండల సంఘాలకు సహాయపడేటట్లు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల కార్యవర్గ సభ్యులు బాధ్యత వహించాలని కార్యవర్గం ఆదేశించింది. ప్రతిజిల్లాలోను యీ కార్యక్రమానికి సంబంధించిన నిర్దిష్ట అంశాలను, ప్రదేశ్ కార్యకర్తలే నిర్ణయించవలసి ఉంది.

ఎన్నికలకు అర్హత

యువజన మహిళా, రైతు కార్మిక పరాలను వ్యవస్థీకరించటంలో పనిచేస్తున్న సభ్యులందరూ మండల సంఘాలకు తోడ్పడాలి ఈ సంవత్సరం జరుగవలసివున్న కాంగ్రెసు ఎన్నికలకు వీరి సహాయాన్ని వినియోగించుకోవాలి ఈ కార్యక్రమాలలో ఎవరైనా యీ నిర్ణీత కార్యక్రమాన్ని నిర్వహించనిపక్షంలో, రాబోయే కాంగ్రెస్ సంస్థల ఎన్నికలకు పోటీ చేయటానికి అనర్హులుగా ప్రకటించటం జరుగుతుంది" అని కాంగ్రెస్ కార్యవర్గం స్పష్టం చేసింది

శాసనసభా పక్షాలకు చెల్లించవలసిన జీతములను చెల్లించని వారి విషయమై గూడా కార్యవర్గం సమీక్షం చర్చించింది. వచ్చవర్ష రెండుమూడుపాలపాటు చెల్లించని కాంగ్రెస్ సభ్యులను, పార్టీ ఎన్నికలకుగానీ, తిరిగి సంస్థల ఎన్నికలకుగానీ నిలబడకుండా నివారించాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఆరబ్ దేశాల్లో నూనె గొట్టాలు

ఇక విదేశీయులకు స్థానం ఉండరాదని సూచన

కైరో, జనవరి 6: ఇకముందు నూనె గొట్టాలు ఆరబ్ కంపెనీకి చెందివుండాలని ట్రాన్స్ అరేబియా పైపులైన్ కంపెనీకి ఇచ్చిన హక్కులను ప్రస్తుత పరిమితి పూర్తి కావడంతో రద్దుచేయాలని ఆరబ్ లీగ్ ఆర్థికమండలి సూచించింది.

ఈ సిఫారసులను ఆరబ్ లీగ్ పరిశీలిస్తుంది.

ట్రాన్స్ అరేబియన్ కంపెనీని అమెరికా నెలకొల్పింది. కొంతమేర అరేబియాలోని అమెరికన్ నూనె బావులనుండి ఈ గొట్టాలద్వారా తోడారన్, పిరియాలను దాటి లెబనాన్ రేవు అయిన సిడోనకు చేరుతుంది.

పశ్చిమాసియాకు సంబంధించి ఆరబ్ నిపుణులు రూపొందించిన రహస్య నివేదికను వీరు పరిశీలించారు.

అప్పులు తీర్చుకునేందుకు కూడా రైతులకు ఋణాలు

ప్రాథమిక భూమితనఖా బ్యాంకు ప్రతినిధుల సూచన

హైదరాబాదు, జనవరి 6: కేవలం భూమిని బాగు చేసుకునేందుకుమాత్రమేకాక, లోగడ భూమి మరమ్మతుల కోసం చేసిన బాకీలను తీర్చుకునేందుకుకూడా ఋణాలు మంజూరుచేయవచ్చునని 4 వ తేదీన సహకారమందిరంలో జరిగిన ప్రాథమిక భూమితనఖా బ్యాంకు ప్రతినిధులసమావేశం సూచించింది.

భూమి మరమ్మతులకు ఋణాలు ఇచ్చే సందర్భంలో, మరమ్మతు చేయించదలచిన భూమినే ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు తాకట్టు పెట్టాలనే నిబంధన విషయంలో పట్టుదలమాపక, ఇతర భూములను దరాతుగా అంగీకరించికూడా మంజూరు చెయ్యవచ్చునని సమావేశం తీర్మానించింది. మాగాణీ భూములపై ఇచ్చే అప్పులను 50% నుంచి 60% కీ, మెట్ట భూములపై ఇచ్చే అప్పులను 40% కీ పెంచాలని నిర్ణయించింది బాకీదారులు తీసుకొన్న మొత్తాలను తిప్పాలవారీగా తెలించేటప్పుడు, అంతవరకు బాకీపడిన తిప్పాలకి అపరాధవడ్డీ విధించాలిగాని తీసుకున్న మొత్తానికంతటికీ విధించరాదనీ, ఋణాలకోసం వచ్చే దరఖాస్తులను తొందరలో పరిష్కరించాలనీ తీర్మానించింది.

భూమి తనఖా బ్యాంకులు ఇచ్చే ఋణాలను భూమి మరమ్మతులకు మాత్రమే వినియోగించుకోవాలనే నిబంధనను కొత్తగా పాసులోకి తెచ్చే భూముల విషయంలో సడలింపు చెయ్యాలనీ, ఇప్పటున్న పారదంతమైన భూముల విషయంలో భూమి మరమ్మతులకు, లోగడ చేసిన అప్పులు తీర్చుకోవేందుకు కూడా పెరిగినకొలదీ ఋణాలు తీర్చేందుకు అనుమతించాలని సమావేశం సహకార శాఖ రిజిస్ట్రారును అర్థించింది. పారదంతమైన భూములపై గత 8000 వరకు అప్పు మంజూరుచేసిన సందర్భాలలో, ఆ మొత్తంలో 75% పాత బాకీలు తీర్చుకునేందుకు, 25% భూమి మరమ్మతులకు వినియోగించుకునేందుకు అనుమతించాలి. మంజూరుచేసే ఋణాలు రు 5000 పైబడినప్పుడు మాత్రం, ఆ మొత్తంలో సగం అప్పులు తీర్చుకునేందుకు, సగం భూమి మరమ్మతులకు వినియోగించుకోవాలని నిబంధన విధించవచ్చునని సమావేశం విజ్ఞప్తి చేసింది. ఋణాలు తీర్చుకునేందుకు ప్రస్తుతం ఇస్తున్నట్లుగా 7 మొదలు 15 సంవత్సరాల గడువు కాక, 20 సంవత్సరాల గడువు ఇవ్వాలనీ, సగటు జీడిమామిడి తోటలను ధరావతుగా అంగీకరించికూడా అప్పులు మంజూరు చెయ్యవచ్చునీ అయితే ఈ సందర్భాలలో తోటల విలువకాక, భూమి విలువను మాత్రమే తీసుకోవాలని సూచించింది.

జీవన వ్యయ సూచి పెరుగుదల దృష్ట్యా, ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల సిబ్బంది జీతభత్యాలను పెంచాలనీ, ఈ పని జరిగేవరకు బ్యాంకులు తమ ఉద్యోగులకు తాత్కాలిక సహాయం లభించజేసేందుకు అనుమతించాలనీ సమావేశం సహకార శాఖ రిజిస్ట్రారుకు, కేంద్రభూమి తనఖా బ్యాంకుకు విజ్ఞప్తి చేసింది.

పరిహారంకూడా ఇవ్వరాదని కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

భూసంస్కరణలపై అధిష్ఠానవర్గం సూచనలు:

ఉపసంఘ నివేదిక ఆమోదం

అభయంకరనగర్, జనవరి 6: ఏ వ్యక్తిఅయినా తన కున్న పొలాన్ని మూడు సంవత్సరాలు బీడుపెట్టినట్లయితే, ఆ పొలం గ్రామ పంచాయతీలవశం చేయాలని, ఆతనికి పరిహారం కూడా చెల్లించవలసిన పనిలేదని కాంగ్రెసు కార్యవర్గం, భూసంస్కరణల ఉపసంఘం నివేదికను ఆమోదిస్తూ ఒక నిర్ణయంచేసింది.

అయితే, భూమి స్వభావాన్నిబట్టి పేద్యానికి వనికిరాక బీడుపెట్టవలసిన దైనచో, అటువంటి భూమినిమాత్రం, ఈ సూత్రం వర్తించకుండా మినహాయించాలని కూడా కార్యవర్గం సూచించింది.

1959 ఆఖరుకు భూసంస్కరణలను ప్రవేశపెడుతూ కౌలుదారీ చట్టాలు రద్దుచేయాలనీ నిర్ణయము, మిగులు భూముల పంపిణీలకు సంబంధించిన యీ పద్దు పనినీ యిప్పటినుంచి మూడు సంవత్సరాలలోగా పూర్తిచేయాలనీ వ్యవసాయోత్పత్తి ఉపసంఘాలు తమ తుది నివేదికలో పేర్కొన్నారు.

రేపు హైదరాబాదులో జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ సంఘ ప్రతినిధుల సమావేశంలో యీ నివేదిక చర్చకు వస్తుందని భావిస్తున్నారు.

ఈ చర్చ ముగిసిన మీదట, యీ అంశాన్ని గురించి ఒక తీర్మానాన్ని విషయ నిర్ణయ సభ ముందు పెట్టేది లేనిది, కార్యవర్గం నిర్ణయిస్తుంది.

భూసంస్కరణలను అమలుజరుపటం వల్ల, ఉత్పత్తికి ఏ విధమైన ప్రతిబంధకం లేక పోగా, ఉత్పత్తి అభివృద్ధి కావటం నిశ్చయమని యీ నివేదిక స్పష్టం చేస్తున్నది.

భూసార సంరక్షణ, నీటివసతులు, పశుపాల వస్తువులు, ఎరువు తయారుచేయటానికి, సంబంధించిన సాధన సంపత్తిని సమీకరించటం, వ్యవసాయ ఉపకరణాలను సమకూర్చటం-వీటికి సంబంధించిన విషయాలలో కాంగ్రెస్ పాటు చేయవలసి ఉన్నదని గూడా యీ నివేదిక వివరిస్తున్నది.

ఈ నివేదికకు ఆఖరున కార్యవర్గం యీ క్రింది సూచనలను చేసింది 1. వ్యక్తిగత వ్యవసాయము అనే పదాల నిర్వచనాన్ని ద్వితీయ ప్రణాళిక నిబంధనలకు అనుగుణంగా తీసుకొనిరావాలి. 2. ఒకవ్యక్తి ఎవరైనా, తన భూమిని కొంతకాలంవరకు - మూడు సంవత్సరాలు మించి - బీడుపెట్టే పక్షంలో, ఆ భూమిపై తన హక్కును కోల్పోవలసి వస్తుంది అప్పుడది గ్రామపంచాయితీపరం అవుతుంది. దీనికి ఎలాంటి పరిహారంగూడా యివ్వరాదు. అయితే దీనికి ఒక మినహాయింపుగూడా ఉంది. కొన్ని భూముల సేలస్వభావాన్నిబట్టి వాటినివిటాపాన చేయటానికి వీలుకాని సందర్భాలలో మాత్రం యీ నిబంధనను పాటించరాదు. 3 గ్రామకంఠాల కొద్దితను పంచాయితీలే స్వీకరించాలి. వీటి అజమాయిషీని సహకారసంఘాలకు అప్పగించాలి.

'దున్నేవానికి ప్రభుత్వానికి మధ్య ఎవరూ ఉండరాదు'

4. భూమిదున్నే రైతుకు, ప్రభుత్వానికిమధ్య ఎలాంటి మధ్యవర్తులుగూడా ఉండరాదు. ఏదైనా ఆర్థికవెల్యాలు మూలంగా వ్యయమైనా వ్యవసాయాన్ని చేసుకోలేని వ్యక్తులు తమ భూములను పరిత్యజించి సహకారసంఘాలద్వారా సాగుచేయించుకోవాలి. అంతేగాని, వారు తమ భూములను సురవరికైనా కౌలుకు యివ్వరాదు 5. పంటపంపిణీ దారుల అంశాన్నిగూడా కార్యవర్గం పరిశీలించింది. కార్యవర్గం అభిప్రాయం ప్రకారం, భూమిదున్నుతూ ఒక వ్యక్తిమీకా, పండేపంటపై ఆధారపడి ఉన్నప్పుడు, ఆతనిని కౌలుదారునిగా పరిగణించాలి. 6. రైతులు, భూమిమీద నుంచి వెళ్ళగొట్టే చర్యలన్నిటినీ నిషేధించాలి ఇంతకుముందు యీవిధంగా ఎవరికైనా తొలగించివుంటే, ఆ భూములను తిరిగి వారికి అప్పగించటానికి తగుపాటి కార్యక్రమం కల్పించాలి.

రూర్కేలా తొలి యంత్రపు కొలిమి

ఈ నెలాఖరులో పరీక్ష

రూర్కేలా, జనవరి 7: రూర్కేలా ఉక్కు కర్మాగారంలోని మొదటి యంత్రపు కొలిమి ఎలా పనిచేసేది పరీక్షించేందుకు ఈ నెలాఖరుకు సిద్ధం కావలసని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ తెలిపారు. అయితే ఈ పరీక్ష జరిగే తేదినిమాత్రం ఆయన స్పష్టంగా చెప్పలేదు.

A Royal Perfume
రాజా ఫ్లవర్ బొకె
నుండి వెలువడు కమ్మని సువాసన విశ్వాసముగా మనోహ్లాదకరమైనది. అందరు వారి ఆనందిస్తగినది.
రాజా ఫ్లవర్ బొకె
Use
RAJA KASTURI SOAP
for luxury bath.
RAJA BAR SOAP
for easy washing
Mfrs: MANYAM & Co., Bangalore-3.
G. P

క్రీడారంగం

కేరళపై ఆంధ్ర గెలుపు

9 వ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ తొలిరోజు పోటీలు

బెంగుళూరు, జనవరి 6 : తొమ్మిదవజాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నేడు ఇక్కడ ప్రారంభమయ్యాయి.

ఈరోజు జరిగినపోటీలో కేరళపై ఆంధ్రజట్టు 7 పాయింట్ల తేడాతో నెగ్గింది. ఆంధ్ర (శాంలక్ 17) కు 41, కేరళకు 34 పాయింట్లు వచ్చాయి.

ఈపోటీని మైసూరు విద్యాశాఖా మంత్రి శ్రీ అన్నారావ్ జ్ఞానముఖి ప్రారంభించారు. క్రిందటి సంవత్సరం సర్వీసెస్ జట్టుకు ఛాంపియన్‌షిప్ లభించింది.

నేడు సర్వీసెస్ కు, పశ్చిమ బెంగాల్ కు పోటీపడింది. సర్వీసెస్ జట్టుకు 87, పశ్చిమ బెంగాల్ కు 57 పాయింట్లు రావడంతో, సర్వీసెస్ గెలుపొందింది.

మైసూరు జట్టు మధ్యప్రదేశ్ ను 99-49పాయింట్లతేడాతో ఓడించింది. మద్రాసుజట్టు 68-40 పాయింట్లతో పంజాబ్ పై గెలుపొందింది. ఉత్తర ప్రదేశ్ ను బొంబాయి ఓడించింది.

నేటి ఆటలన్నిటిలోను ఆంధ్ర, కేరళ జట్లమధ్య పోటీ చాలా ఆసక్తిగా ఉంది. మొదటి అరగంట ముగిసే సమయంలో ఆంధ్ర చాలా పట్టుదలతో జాగ్రత్తగా ఆడవలసి వచ్చింది. ప్రతి పాయింట్ కు పోటీపడవలసి వచ్చింది అరగంట ఇక ఒక్కటే నిముషం లో పూర్తి కావుతుందనగా ఆంధ్రకు 55 కేరళకు 34 పాయింట్లు వచ్చాయి. కేరళజట్టు ఎంతో జాగ్రత్తగా ఆడింది. తిరువాతి కాండ్ కు మరో రెండు పాయింటు లభించాయి: ఇందువల్ల మొదటి అరగంటలో కేరళకన్నా మూడు పాయింట్లు అధికంగా సంపాదించారు.

స్త్రీలమధ్య నేడు ఒక్కఒక్కటే జరిగింది. మైసూరుజట్టు 72-12 పాయింట్ల తేడాతో మధ్యప్రదేశ్ ను ఓడించింది. మైసూరుజట్టులోని ఉషారెడ్డి 28 పాయింట్లు సంపాదించింది.

ఈరోజు ఆటలు ఫడ్‌లైట్స్‌లో జరిగాయి.

టెన్నిస్‌లో మద్రాసుపై ఆంధ్రజట్టు ఓటమి

అన్నామలైనగర్, జనవరి 6 :— అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ దక్షిణమండల టెన్నిస్ ఛాంపియన్ పోటీలో ఆంధ్రజట్టుమద్రాసు ఓడించి సెమి ఫైనల్స్‌లో ప్రవేశించింది.

కేరళపై గెలుపొంది, మైసూరుజట్టు కూడా సెమి ఫైనల్స్‌కు వచ్చింది.

ఈ పోటీలో ఈ ఏడు కొత్తగా పాలొన్న రంగూన్ విశ్వవిద్యాలయం 1-2 ఆటల తేడాతో అన్నామలై విశ్వవిద్యాలయం జట్టుపై ఓడిపోయారు.

సింహళం విశ్వవిద్యాలయ జట్టు బొంబాయిని ఓడించి సెమి ఫైనల్స్‌కు వచ్చింది.

ఆంధ్రతో ఆడిన మూడు ఆటలలోనూ మద్రాసే గెలుపొందింది.

పాటియాలా: 69 పరుగులకు 8 వికెట్లు నష్టం

న్యూ ఢిల్లీ, జనవరి 6 : రంజీ ట్రాఫీ క్రికెట్ ఛాంపియన్ షిప్ ఉత్తరమండలం లీగ్ లో నేడు రెండవరోజు ఆట ముగిసేసరికి పాటియాలా జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 69 పరుగులకు 8 వికెట్లను నష్టపోయింది.

ఢిల్లీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు ఔటయ్యాగా; పాటియాల జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 81 పరుగులు సాధించింది.

ఢిల్లీ రెండవ ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 125 పరుగులు సాధించి, ఇన్నింగ్స్ పూర్తిఅయినట్లు ప్రకటించారు. రెండవ ఇన్నింగ్స్‌లో పాటియాలాజట్టు 69 పరుగులకు 8 వికెట్లను కోల్పోయింది.

మొత్తంమీద పాటియాలాజట్టు ఢిల్లీకన్నా 185 పరుగులు వెనుక ఉన్నారు.

మొదటి ఇన్నింగ్స్‌లో పాటియాలా జట్టు ఆటలో ఒక్క సీతారాం (ఢిల్లీ జట్టు) 24 పరుగులకు ఏడువికెట్లను పడగొట్టాడు.

స్నూకర్స్‌లో విల్సన్‌పై గుప్త గెలుపు

మద్రాసు, జనవరి 7: జాతీయ స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలో విన్న విల్సన్ (మైసూరు)ను టి. వాసుదేవగుప్త (మద్రాసు) ఓడించాడు. మొదటి మూడు ఆటలలోను గుప్త ఓడిపోయాడు కాని తరువాతి వాటిలో ఆటలలోను గెలుపొందాడు. గుప్త స్కోర్ ఇది: 60 78; 20-77; 29 70; 49-66; 69-37; 67-31; 96 48.

నిన్న సాయంకాలం జరిగిన పోటీలో డాసీ యాక్. శెట్టి (పశ్చిమ లెగల్)ని శ్యాంప్రాఫ్ (బొంబాయి) ఓడించాడు.

దక్షిణమండలం వాలీబాల్ జట్లు

హైదరాబాదులో శిక్షణ

హైదరాబాదు, జనవరి 6. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ, బొంబాయి రాష్ట్రాలకు చెందిన వాలీబాల్ జట్లకు హైదరాబాదులో శిక్షణ ఇస్తారని హైదరాబాదు కేంద్ర వాలీబాల్ సంఘకార్యదర్శి శ్రీ అమ్జద్ మొహియుద్దీన్ తెలిపారు.

ఈశిక్షణ ఏప్రిల్ నుంచి ప్రారంభం అవుతుంది.

కలకత్తా టెస్ట్‌లో భారతజట్టు ఓటమి

పత్రికలపై గులాం అహమ్మద్ విమర్శ

కలకత్తా, జనవరి 6: కలకత్తాలో వెస్ట్ ఇండీస్‌తో ఆడిన క్రికెట్ టెస్ట్ పోటీలో భారతజట్టు ఓడిపోవడానికి పత్రికలు చాలవరకు కారణమయ్యాయని గులాం అహమ్మద్ విమర్శించారు.

బెంగాల్ క్రికెట్ సంఘం నిన్న రాత్రి వెస్ట్ ఇండీస్‌కు చెందిన విందులో మాటాడుతూ గులాం అహమ్మద్ ఇలా చెప్పారు.

భారతజట్టును మనదేశంలోని పత్రికలు నిరుత్సాహపరచాయనీ, ఆట ప్రారంభం కాకముందే మన ఆటగాండ్రపై ప్రజలలో ఒక విధమైన దురభిప్రాయాన్ని కలుగచేశాయనీ ఆయన అన్నారు. ఆట ప్రారంభిమైనప్పటి నుంచీ పత్రికల వైఖరి మరీ విపరీతంగా ఉన్నదనీ, ఇందువల్ల ఆటగాండ్రలో నిరుత్సాహం అధికమైందనీ చెప్పారు.

బెంగాల్ క్రికెట్ సంఘసభ్యుడు శ్రీ పంకజ్ గుహ కూడా గులాం అహమ్మద్ వాదనను సమర్థించారు.

ఎన్నికలసంఘంపై బోర్డు ఉపాధ్యక్షుని విమర్శ

క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ జె. పి. మిత్తల్ మాటాడుతూ ఈ ఓటమికి ఒక్కరినే విమర్శించవలసినపని లేదనీ,అందరూ బాధ్యతవహించవలసి ఉన్నదనీ అన్నారు.ఆటగాండ్రు చేసిన పొంపాటులకు పత్రికలను విమర్శించ రాదన్నారు. క్రికెట్ బోర్డు ఎన్నికల సంఘం కొంతమంది క్రికెట్ ఆటగాండ్రను చేరినే, ఈ ఆటలో మన దేశానికి కొంత మేలు కలుగుతుందని ఆయన సూచించారు. ఎన్నికల సంఘంలో కొంతమంది దళాలపై తరబడి ఉన్నారనీ, ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయమనీ ఆయన అన్నారు ఈ ఆటలో తమకు పరిచయం ఏమీ లేదనీ, అలాంటి వన్ను ఈ క్రికెట్ బోర్డుకు ఉపాధ్యక్షుని చేయడం తమకో విస్మయంగా ఉన్నదనీ చెప్పారు.

విజయ క్రికెట్ క్లబ్ 'బి' జట్టు గెలుపు

విజయవాడ, జనవరి 6: వల్కన్ క్రికెట్ టూర్నమెంటులో నిన్న ఇక్కడి పబ్లిక్ వర్క్సుశాఖ మైదానంలో జరిగిన మొదటి రౌండు పోటీలో విజయ క్రికెట్ క్లబ్ 'బి' జట్టు 4 వికెట్ల తేడాతో కాథలిక్ రిక్రియేషన్ క్లబ్‌ను ఓడించినది

స్కోర్లు వివరాలు: కాథలిక్ రిక్రియేషన్ క్లబ్—62 (బి. ఎస్. పార్కర్ 26 నాట్ అవుటు; ఎస్. మోహన్ 25 పరుగులకు 7).

విజయ క్రికెట్ క్లబ్ 'బి'—6 వికెట్లకు 66 (కె. రామారావు 20 నాట్ అవుటు, ఎస్. మోహన్ 12; జె. మాథ్యూస్ 21 పరుగులకు 2, జె. ఆర్. బర్గాల్ 8 పరుగులకు 2).

సంతోష్‌ట్రోఫీ దక్షిణ మండలం పోటీలు

త్రివేండ్రమ్, జనవరి 6: సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ దక్షిణమండలం లీగ్ పోటీలు ఇక్కడ జనవరి 7 వ తేదినుంచి జరుగుతాయి. ఈ పోటీలలో కేరళ, ఆంధ్ర, మైసూరు, హైదరాబాదు, గ్రేటర్ మహారాష్ట్ర జట్లు పాల్గొంటవి. యీ పోటీలు జనవరి 16 వ తేదీవరకు జరుగుతాయి. మొదటి రోజున కేరళ, గ్రేటర్ మహారాష్ట్ర జట్లకు పోటీ జరుగుతుంది.

ప్రాతిపదిక పాఠశాలల్లో వ్యవసాయ శిక్షణ

తాడికొండ సభలో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

తాడికొండ, జనవరి 6 : ప్రాతిపదిక శిక్షణపాఠశాలలలో వృత్తి విద్యలతో పాటు వ్యవసాయంలో కూడా శిక్షణ ఇవ్వటం అవసరం. విద్యాశాఖాధికారులుఆలోచించి తగిన సలహాలుఇవ్వాలి" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ కొను ప్రభోత్సవరెడ్డి ఈ నెల 8వ ప్రభుత్వ ప్రాతిపదిక శిక్షణ పాఠశాలలను తన భవనాలకు ప్రారంభోత్సవం చేసూ సూచించారు

ఈ సందర్భంలో జరిగిన పత్రిక జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్య అధ్యక్షతన జరిగింది. ఈ భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 1957లో శంఖుస్థాపన చేశారు ఈ పాఠశాల భవనాలకు ఉదారంగా ఎ. 6-69 సెంట్లు భూమి నిచ్చారు. అరుగురు ఉపాధ్యాయులకు గృహవసతి ఏర్పాటు చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ భవనాలకు ప్రారంభోత్సవంచేసే పదవ కాశం కల్పించినందులకు కృతజ్ఞత తెలియపరచారు. "ప్రణాళికను ప్రజలంతా సఫలంగా అర్థంచేసుకొని, విజయానికి తోడ్పడాలి పురోభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలి. పురోభివృద్ధి కార్యక్రమాలను అమలుజరపాలంటే పన్నులు వేయకతప్పదు. ఇతర జిల్లాలలో కంటె గుంటూరు జిల్లాలో నే ఎక్కువగా అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాం" అన్నారు. ఇటీవల విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో వరదలవలన విపరీతమయిన నష్టం సంభవించిందనీ చిన్న మరమ్మత్తులకే 9 లక్షలు ఖర్చయిందని మంత్రి వెల్లడించారు.

మంత్రి ఇంకా ఇలా అన్నారు: రాష్ట్రంలో జనసంఖ్యతో పాటు నిరుద్యోగ సమస్యకూడా పెరిగిపోయింది. 25 కోట్ల వ్యయంతో ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నాం. దీనివల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుంది. బోధన్ చక్కెర ఫ్యాక్టరీకి ప్రతియేటా 30 లక్షలు ఆదాయం వచ్చేది ఇటీవల జరిగిన కొన్ని కట్ట బాటవలన యీ సంవత్సరం 90 లక్షలు ఆదాయం వచ్చింది

ప్రాజెక్టులు, అభివృద్ధి పథకాలపై ఎక్కువ మొత్తాన్ని కేటాయించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

శాసనసభ్యులు శ్రీ మంతెన వెంకటరాజు మాట్లాడుతూ, గాంధీజీ ప్రవచించిన ప్రాతిపదిక విద్యాసిద్ధాంతము, దాని లక్ష్యాలు, నేటి ప్రాతిపదికవిద్యాలయాలలో సక్రమంగా అమలు జరుగుటలేదన్నారు. వృత్తివిద్యలో శిక్షణ పొంది దేశ ఆర్థిక పురోభివృద్ధికి ఉపయోగపడేటట్లుండాలే కాని, ఉద్యోగ సంపాదన కొరకు మాత్రం యీ శిక్షణ ఉద్దేశింపబడలేదంటూ ప్రస్తుత విద్యావిధానం లోప భూయిష్టంగా వుందని విమర్శించారు. ప్రభుత్వం అరవఫారం వరకు గూడా ఉచిత విద్యాబోధన ఏర్పాటు చేయుటకు ఆలోచిస్తున్నదని చెప్పారు.

మంత్రి ప్రభృతులను ప్రధానోపాధ్యాయుడు శ్రీవి. శ్రీనివాసయ్యంగారు, పురప్రముఖులు శ్రీ గొగినేని వాగేశ్వరరావు, శ్రీ టి. చక్రారెడ్డిగారు స్వాగతంచెప్పి పుష్పమాలలు వేశారు. ఉపాధ్యాయ విద్యార్థి శ్రీ పి సుబ్బారావు ప్రార్థన చేశారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస అయ్యంగార్ అతిథులకు స్వాగతంచెప్పి పాఠశాల చరిత్రను సమీక్షించారు. పాఠశాల భవనాలకు భూమి విశాలమిచ్చిన దాతలకు, పాఠశాల పురోభివృద్ధికి సహకరిస్తున్న పురప్రముఖులకు, కృతజ్ఞత తెల్పారు. పాఠశాలకు యింకా భవనాలు కావాలని, దాని నిర్మాణానికి ప్రభుత్వ సహాయాన్ని స్థించవలసిందిగా మంత్రి అంచారు.

పంచాయతీ తరపున అధ్యక్షులు శ్రీ గోగినేని కనకయ్య మంత్రికి వినతి పత్రాన్ని సమర్పిస్తూ, తాడికొండ నుండి మంగళగిరివద్ద గ్రాండ్ ట్రంక్ రోడు వరకుగల 7 మైళ్లదూరములో మిగిలిన 5 మైళ్లు హైవేస్ డిపార్టుమెంటు ద్వారా కంకరరోడు వేయించవలసిందిగా కోరారు. భారత్ సేవక్ సమాజ్ తరపున, రైతు ప్రతినిధుల తరపున శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ తరపున స్థానిక సహకార గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కరణం పాంబయ్య వినతిపత్రాలను సమర్పిస్తూ, కాగార్లునపాగార్ జలాలను ఈ ప్రాంతములకు గూడా ఉపయోగపడేటటు చేయవలసిందిగా కోరారు. రైతుల తరపున మహాజను వందేమాతరం శ్రీ గొగినేని వాగేశ్వరరావు పాగాకు తోటలపై పేస్తున్న పన్నులను లీడ రైతులు చెల్లించలేని స్థితిలో నున్నారనీ, ఆ పన్నును తగ్గించవలసిందిగాను, పంచాయతీల ద్వారాగాని, సహకార సంఘాల ద్వారాగాని రైతులకు విరివిగా ఎరువులు సరఫరా చేయించవలసిందిగా కోరారు.

మంత్రి వినతి పత్రాలకు సరధానం చెబుతూ మంగళగిరి వరకు చేయవలసిన 5 మైళ్ళ కంకరరోడు కాకి కృషిచేయగలనని చెప్పారు. కాగారున కాగార్ జలాల వినియోగం పై చెబుతూ ప్రాజెక్టు ప్రారంభదశలో యిచ్చిన కొలతలతో నే ఇప్పటికి నిర్మాణం కొనసాగుతున్నదనీ ఆ జలం ఎంతవరకు యీ ప్రాంతానికి వినియోగ పడుగలదో వివరంగా చెప్పలేనని అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. జనగణ మన జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది. అల్పాహారం విందు జరిగింది.

మంత్రి ప్రభృతులు మండల కాంగ్రెసు కార్యాలయాన్ని చూచారు. అద్భుత మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మువ్వారామిరెడ్డి, పంచాయతీ ఉపాధ్యాయులు శ్రీ దొంతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ సభ్యులు, శ్రీ కంతేటి చినపాపయ్య, బ్యాంక్ అధ్యక్షులు: శ్రీ కరణం పాంబయ్య ప్రాగతిం చెప్పారు మంత్రి తిరిగి గుంటూరు మీదుగా హైదరాబాదు వెళ్ళారు.

మంత్రివెంట శాసనసభ్యులు శ్రీ మేదూరి వాగేశ్వరరావు, శాసనమండలి సభ్యులు వెనిగళ్ళ సత్యనారాయణరావు, ప్రాంతీయ విద్యాశాఖాధికారి డిప్యూటీడైరెక్టరు శ్రీ మా. వపెద్ది వాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. జగన్నాథరావు, ఆర్. డి. వో. శ్రీ కె ఆర్. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అభివృద్ధి శ్రీ ఎ. కొండారెడ్డి,తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామి శెట్టి శ్రీనివాసరావు, శ్రీ సవరం వాగేశ్వరరావు, శ్రీ కొరుమంచి వెంకటసుబ్బయ్య ప్రభృతులు వచ్చారు.

ముక్తసరి ప్రసంగం

అభయంకర్ నగర్, జన. 6 అఖిల భారతకాంగ్రెసు సంఘసమావేశానికి ఏర్పాటైన పందిరిలో సంస్కృతిక కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చాలా ముక్తసరిగా మాట్లాడారు. ఇంతే చిన్న ఉపన్యాసం మీ పరిధిలో ఎన్నడూ చేసినట్లు లేదు. వేదిక మీదకు వెళ్ళి "నేను పంతోమంత్ సాంస్కృతిక కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తున్నాను. ప్రదర్శనను చూడవలసిందిగా మిమ్మల్నులనుఆహ్వానిస్తున్నాను." అని చెప్పి వచ్చుతూ వేదిక దిగి ప్రేక్షకుల సాదరంలోకి వచ్చి కూర్చున్నారు.

రాష్ట్రవార్తలు

అడవిరావులపాడు

వందిగామ తాలూకా హరిజన సేవా సంఘం యాజమాన్యాన గ్రామంలో పంచాయితీ అధ్యక్షులు శ్రీ తుమ్మపాటి విరభద్రరావు అధ్యక్షతన గతినెల 30వ తేదీన హరిజన దినోత్సవం జరిగినది.

తాలూకా తహసీల్దారు శ్రీ పి. లక్ష్మణరావు హరిజనులకు,ఆరోగ్యంగా వున్న బాలబాలికలకు బహుమతులిచ్చారు. సభలో శ్రీ యస్. దురాప్రసాద్, శ్రీ ఎ. వి. శేషయ్య, జిల్లా అస్పృశ్యతా నివారణ ప్రచారకులు శ్రీయుతులు రామదాసు, వెంకటామయ్య, సభ్యులను సత్కరించి అస్పృశ్యతానివారణాపళ్ళికతో, హరిజనాభ్యుదయము, సాంఘిక సామరస్యములపై ఉపన్యసించారు. హరిజన దేవాలయ ప్రవేశం, నూతులలో నీరు చేదుట, సహపంక్తి భోజనములు జరిగినవి.

నర్సారావుపేట

పేట కొత్తింహాహైస్ కటింగిన కొత్త సినిమాహాలుకు జనవరి 8 వ తేదీన కేంద్ర మంత్రి శ్రీ కొను ప్రభావందంరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆదోని

శ్రీ హెచ్. రామలింగారెడ్డి (శాసనసభ సభ్యుడు) కుమార్తె రత్నావతికి శ్రీ హాలహర్వి శంకరరెడ్డి కుమారుడు నీలకంఠరెడ్డికి జనవరి 4-వ వివాహం అయింది. మంత్రులు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ డి. సంజీవయ్య, ఎం. ఎల్. ఎ. లు శ్రీ జి. బుస్సన్న, టి. జి. తిమ్మయ్య, లోక్‌సభ సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రభృతులు వివాహానికి వచ్చారు.

తాడికొండ

స్థానిక గ్రామీణ ఆరోగ్యకేంద్ర ఆరోగ్య శాఖాధికారి డాక్టరు పి. కృష్ణమూర్తి "మలేరియా" చికిత్సలో శిక్షణ పొందుటకు ఢిల్లీ వెళుతున్న సందర్భంలో మిత్రులు, అధికారులు అల్పాహారవిందులు చేశారు. యస్. వి. వి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మాచిరాజు వరసింహారావు శ్రీ కృష్ణమూర్తిగారి గురుదక్షిణాలను ప్రశంసించారు. శ్రీ వంగల శ్రీ రామావధాని వందన సమర్పణ చేశారు.

మార్కెట్ ధరలు

పశ్చిమ జర్మనీనుండి 4 కోట్లడాలర్లు ఋణం

ఒప్పందంపై బాన్‌లో సంతకాలు

బాన్, జనవరి 6: ద్వితీయ ప్రణాళిక అమలు నిమిత్తం భారతదేశానికి పశ్చిమ జర్మనీ నాలుగుకోట్ల డాలర్లు ఋణం ఇచ్చే ఒప్పందంపై బాన్‌లో నేడు సంతకాలు జరిగినట్లు జర్మనీ విదేశాంగశాఖ ప్రకటించింది.

ఈ మధ్య అమెరికాలో జరిగిన చర్చలలో భారతదేశానికి ప్రథమంగా 35కోట్ల డాలరను సహాయం చేయడానికి అమెరికా, బ్రిటన్, కెనడా పశ్చిమ జర్మనీ, జపాన్ దేశాలు, ప్రపంచ బ్యాంకు అంగీకరించాయి. దీనిలో నాలుగుకోట్ల డాలర్లు ఇస్తామని పశ్చిమ జర్మనీ తెలియజేసింది.

ఆనంతరం భారత, పశ్చిమ జర్మనీ దేశాలమధ్య జరిగిన సంప్రదింపుల ద్వారా పశ్చిమ జర్మనీ సంస్థలు 1680 లక్షల మార్కులను (4కోట్ల డాలర్లు) ఋణంగా ఇచ్చే ఒప్పందం కుదిరింది. ఈ మొత్తాన్ని జర్మనీ సంస్థలు కోరినప్పుడు చెల్లించాలి.

భారత ప్రభుత్వం తరపున బాన్‌లోని రాయబారి శ్రీ త్యాబ్జీ ఈ ఒప్పందం పై సంతకం చేశారు.

భారీ చట్రాలను పోతపోసే కర్మాగారం

లండన్, జనవరి 6: భారత దేశంలో భారీ చట్రాలను పోతపోసే కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి వివేదికను తయారు చేయవలసినదిగా డబు. యస్. ఆట్కిన్స్ అండ్ పార్టనర్స్ సంస్థను బ్రిటిష్‌ప్రభుత్వం కోరింది కొలంబో పథకం ప్రకారం బ్రిటన్ ఈ సహాయం చేస్తోంది.

పూర్తి వివేదిక వేసవికాలం నాటికి పూర్తవుతుంది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 6.

ఈ వేళ బొంబాయి మార్కెట్లలో ముగింపు ధరలు ఇలా ఉన్నవి:

వండి బంగారాలు :	
బంగారం రెడీ	115-8-0
ఫార్వర్డ్	115-10-0
హైలోస్	115-14-0,115-8-0
మైసూరు బంగారం	115-10-0
వండి రెడీ	194-9-0
ఫార్వర్డ్	194 6-0
హైలోస్	195-7-0 195-15-0
సిల్వర్	78-0-0
ప్రత్తి ఫ్యూచర్స్ :	
బి. సి. సి. మొగలాయి	
జనవరి మార్చి	638.75
హైలోస్	648.75, 638.75
బ్రాంచ్ ప్రత్తి :	
బెంగాల్ దేశీ	615-705
ఉప్రా	685-700
ధోలేరా	640-645
జరిల్లా	705-740
విజయధోలేరా	900-910
విదేశాలవి :	
కార్నర్	1500-1600
సూడాన్ ఎవరేజ్	1800-1500
అమెరికన్ 1-1/8	
అంకురాలు	1300-1340
అమెరికన్ 1-5/32	
అంకురాలు	1330-1340
నూనెగింజలు ఫ్యూచర్స్ :	
ఆముదాలు మే	140.12
హైలోస్	140.37, 139
వేరుసెనగ ఫిబ్రవరి	168.50
హైలోస్	168.32, 162.12
మే	167 50
హైలోస్	167 62, 165.75
అవిశె విత్తులు మే	31 50
హైలోస్	31.56, 31 25
ప్రత్తిగింజలు ఫిబ్రవరి	119
హైలోస్	120, 119
మే	115
హైలోస్	115.75, 115
నూనెగింజలు రెడీస్:	
వేరుసెనగబోల్డ్ రెడీ	32 2-0
డిసెంబరు-జనవరి	32-5-0
ఫిబ్రవరి-మార్చి	32-13-0
ఎప్రిల్-మే	33-9-0
నైజామ్ రెడీ	34 4-0
కోరమాండల్ రెడీ	33-0-0
క్వాలిటీ రెడీ	33-0-0
అవిశెగింజలు బోల్డ్ రెడీ	35-12-0
ఫిబ్రవరి-మార్చి	32-2-0
హ్యాల్ రెడీ	34-8-0
ఆముదాలు మద్రాసు రెడీ	26-0-0
బోల్డ్ రెడీ	27-0-0
కరగిత్తులు రెడీ	20-0-0
సైర్ విత్తులు రెడీ	26-8-0
వేరుసెనగనూనె రెడీ	17-8-0
జనవరి	17 4-0
ఫిబ్రవరి	17-7-0
మార్చి	17-11-0
అవిశెనూనె రెడీ	19-2-0
ఆముదం ఫస్ట్ పెయర్ రెడీ	16
కర్టర్‌యల్ రెడీ	15-8-0
పందిదార రెడీ	107 119
పద్మకర్పూరం రెడీ	59
పొగాకు రెడీ	2-25
కర్పూరం రెడీ	12.75
లవంగాలు రెడీ	895
కసింద రెడీ	442
వలమిరియాలు రెడీ	71
ఫిబ్రవరి	511
ఎప్రిల్	526
కొబ్బరినూనె రెడీ	30 8-0
జనవరి	29-12-0
ఫిబ్రవరి	29-5-0
లోహాలు :	
సీసం రెడీ	91
తుత్తునాగం	102
పత్తు	154
నూలు :	
ఆర్ సిల్క్ నూలు రెడీస్:	
150 డి ఇలీ	5-6-0
120 డి ఇటలీ	5-6-0
150 డి జపాన్	5-2-0
120 డి జపాన్	4 12 0
పింజప్రత్తినూలు	40-2 0
ఫిబ్రవరి	619

కెర్పరేట్లు

ఈ రాత్రి 10 గంటలకు ఉన్న ధరలు యివి:

కాకా అనవరి	173-75
హైలోస్	174-178,50
ఇండియన్ బిరన్	25.45
హైలోస్	25 50, 25 35
వండి	195 06
బంగారం	115-50
మొగలాయి జరిల్లాయార్న్	640
ఆముదాలు మే	140 25
వేరుసెనగ ఫిబ్రవరి	168-75

మిరియాల ధరలు

కొచిన్, జనవరి 6: ధరలు స్థిరంగా ఉన్నాయి. వ్యాపారం బాగాసాగింది. ఫార్వర్డ్ వ్యాపారంలో 207టన్నులు చేతులు మారినవి. 75 పుట సరకు వచ్చింది; 15 పుట సరకు అమ్మకమైంది.

ఈ వేళ ముగింపుధరలు ఇలాఉన్నవి.

హంగ్ డెడ్ వెయిట్‌కు రెడీ	92
జనవరి ఫిబ్రవరికూడా	92
ఏరిని మిరియాలు (పుట్టికి)	581.25

హైదరాబాదు

హైదరాబాదు, జనవరి 7: (కోఠీలోని పీతియ్యగారు వ, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం కొత్తది	53/55
2 సన్నబియ్యం:పాతది	65.50/72.50
3 దొడ్డుబియ్యం:	48.00/49.50
4 అత్యుత్తమబియ్యం:	60 00/61.50
5 19 సంబరుబియ్యం:	51 00/52.00
6 తెల్లజొన్నలు	38.00/41.00
7 దపాతిజొన్నలు	80.00/82.00
8 పసుపు:	48 00/65.00
9 కందులు:	62.50/65.50
10 ఎర్రకందులుచిన్నవి	60.00/60 50
11 పెసలు:	51 25/61.00
12 మినుములు :	51.00/54.00
13 శెనగలు:	68.00/72.50
14 ఉలవలు:	28 50/29 00
15 శెలగు:	56 00/58.00
16 మిర్చి :	114 00/155.00
17 చింతపండు :	66.00/90.00
18 ఉల్లిగడ్డ :	18 00/28.75
19 గోధుమలు :	83.00/85.00
20 కుసుమలు :	48.00/52.00
21 నువ్వులు:	95 00/100.00
22 ఇలాతిలకుచిన్నది.	54 25/54.50
23 ఇలాతిలకుపెద్దది:	73.50/74 00
24 ఆముదాలు	55.00
5 పత్తిగింజలు	85 00/87.50
26 నూనె 12 శేరు :	14.75/14.8
27 పెద్దకందిపప్పు	88.00/95 00
28 చిన్న కందిపప్పు :	85.00/86.00
29 మినప పప్పు :	65.00/66.00
30 పెసరపప్పు :	69.00/70.00
31 శెనగపప్పు :	86 00/88.00
32 పీరిశెనగపప్పు :	71.00/83 00
33 లంకపప్పు	78.00/74.00
34 నలియాలు :	60.00/75.00
35 ఇలాతికొయ	51/55

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, జనవరి 7:

ఎరగను (చిల్లరధర)	రు. 75 50
పెట్టా బంగారం (తులం)	117.12
నూనె బంగారం	రు. 115 12
వండి దిమ్మలు రెడి(100తు.)	197 50
వండి చిల్లరధర (తులం)	2.00

వేరుసెనగ నూనె

(500 పౌనుల పాకు బ 1 8)

మద్రాసు గిడంగిపేట చిల్లరగా ఎక్స్ పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ రూ 806-00

(పాకుల 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాల పన్నుతో సహా)

వేరుసెనగపప్పు

(581 పౌనుల పాకుల 1-8)

(ఎండికొలపు వేరుశెనగ పంట)

కొత్తపంట రు 152-158

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా 1-8)

క్వెలన్ యం. యస్. రూ 40.50

ఆరోస్ రూ 39 50

రాజా రూ 39.50

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

తిరుపత్తూరు 810.00

చక్కెర

(2 రూం)

ప్యారీస్	108 25
ఉయ్యూరు	111 50
నైజాం	112-50

న్యూయార్క్ దూది మార్చి వాయిదా ధరలు

న్యూయార్క్, జనవరి 6: న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి.

నేటి ప్రారంభ ధర	34.78
ముగింపు ధర	34.62

అమెరికాలో మికొయాన్ పర్యటన

నిక్సన్‌తో, కార్మిక నాయకులతో మంతనాలు

వాషింగన్, జనవరి 7: రష్యా ఉపప్రధాన మంత్రి శ్రీమికోయాన్ అమెరికాలో పర్యటనం స

రాజమండ్రి పురపాలక సంఘానికి ప్రభుత్వంతో పేచీ

తక్కువజీతాలవారికి కట్టిన ఇళ్ల కేటాయింపు షరతుల విషయమై

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, జనవరి 8: తక్కువ జీతాలవారికోసం కట్టించిన ఇళ్ళను కేటాయించే సందర్భంలో ప్రభుత్వానికీ ఈ పురపాలక సంఘానికీ అభిప్రాయ భేదం కలిగింది.

ఈ పురపాలక సంఘం 8 లక్షల రూపాయలు పెట్టి 207 ఇళ్లను కట్టించింది. వీటిలో 114 గోదావరి వరదబాధితులకు 98 మునిసిపల్ ఉద్యోగులకూ అద్దెకోసుగోలు పద్ధతిమీద ఇవ్వాలని పుద్దేశించారు. 150 ఇళ్ళను తక్కువ లెక్కగా నెలకు రూ 10/-ల అద్దెపై కొందరికి ఇవ్వాలనుకున్నారు.

ఈ అద్దె కోసుగోలుపద్ధతి ఎటావుండాలో నిర్ణయించే ప్రభుత్వం ఒక ఉత్తర్వు పంపింది. అది నిన్న జరిగిన పురపాలక సంఘసమావేశంలో చర్చకు వచ్చింది. శ్రీ బుచ్చి సత్యానందం అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ ఉత్తరువులో చర్చ అవసరం లేకుండా ఈ దిగువ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు:

ప్రభుత్వ ఉత్తరువును ఈ పట్టణంలో గృహనిర్మాణ పథకానికీ, ఈ ఇండ్లకూ వర్తింపకుండాజేసి, ప్రస్తుతం ఈ ఇండ్లలోవున్నవారికే, వాటిని నెలకు రూ 15/-ల అద్దెచొప్పున 80 ఏండ్లు పెంచి, తుదకు ఇలును స్వంతం చేసుకొనేపద్ధతిని, ఇవ్వాలి. అలాగా ఈ యిండ్లకు చెల్లించవలసిన పన్నులను ఇందుబాటులోవారే చెల్లించాలి. విరిపిడ్డ తీసుకొనే ధరా పరిమితి రు. 100/-లకు మించరాదు. ఇప్పటికే కేటాయించినవి కాక మిగతా ఇండ్లవిషయంలో కేటాయింపు అధికారాన్ని ఇదివరలో నియమించిన ఉపసంఘానికి అప్పజెప్పాలి

ఇందుకు ప్రభుత్వం ఆమోదించాలి. లేదా ఈ ఇండ్లకు ఖర్చుపెట్టిన డబ్బును పురపాలక సంఘానికి ఇచ్చి వేసి, ఇండ్లను ప్రభుత్వమే తీసుకోవాలి

సేవక సమాజ శిబిర నిర్వాహకుల గోష్ఠి

మూడు రోజుల సమాలోచనలు సమాప్తి

చీరాల, జనవరి 8: మూడురోజులుగా జరుగుతున్న భారత్ సేవక్ సమాజ్ శిబిర నిర్వాహకుల గోష్ఠి 31 వ తేదీతో సమాప్తమైనది. పెనుగొండ, గుంటూరు, కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలనుండి 6 గురు మహిళా కార్యకర్తలతో సహా వందమందికి పైగా కార్యకర్తలు హాజరయ్యారు.

శ్రీ పూటంశెట్టి రామయ్య శ్రేష్ఠి, కళాశాల జాతకాలలో జరిగిన మొదటి రోజు కార్యక్రమాన్ని కాసేపు సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ టి రామారావుగారు భారత సేవక్ సమాజ్ జండాను ఎగరవేశారు. భారత సేవక్ సమాజ్ (జాతీయ) ప్రదేశ్ కన్వీనరు శ్రీ పేదూరి జాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రాంతీయ శిబిర ఆర్గనైజరు శ్రీ జి. హనుమంతరావు, కార్యదర్శి శ్రీ కె. గోపాలరావు అతిథులకు స్వాగతం పలుకుతూ సమాజ్ కార్యకలాపాలను వివరించారు. అధ్యక్షులు శ్రీ జాగేశ్వరరావు మాట్లాడుతూ, రాజకీయాలతో ప్రమేయంలేకుండా పౌరులకు అతీతంగావుండి గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యంఇచ్చి పనిచేయటమే భారత్ సేవక్ సమాజ్ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు అందరూ సహకరించాలని కోరారు.

శ్రీ కాళేశ్వరరావు మాట్లాడుతూ, ఇలా అన్నారు "పార్టీలుపెట్టి, రాజకీయాలు నడిపి స్వరాజ్యం సంపాదించుకున్నాము. ఇక మనముందున్నది అభివృద్ధి కార్యక్రమం. ఇందుకు రాజకీయాలతో ప్రమేయ అవసరంలేదు. ప్రజలందరిని సమీకరించి అభివృద్ధి కార్యక్రమాలు అన్నిరంగాలలో జరిగేటట్లు చూడవలసిన అవసరం చేపట్టి ప్రభుత్వానికి ప్రజలకు ఉన్నది. అందుకొరకే నిస్వార్థంగా పనిచేసేందుకు భారత్ సేవక్ సమాజం యేర్పాటుచేశారు. వీరు అనేక ఘనకార్యాలు సాధించారు. ఈ ఉద్యమంలో అందరూ పాలుపంచుకొని కోరుతున్నాను" శ్రీ పరుచూరు వీరయ్యబాబర్, శ్రీ జి. రామారావు, శ్రీజి. హనుమంతరావు ఉపన్యసించారు.

రెండవనాటి కార్యక్రమాన్ని పౌరపెంటుసభ్యులు, భారత్ సేవక్ సమాజ్ కేంద్రసంఘ సభ్యులు శ్రీ యస్ జి. రంగా ప్రారంభిస్తూ దేశంలోను, దేశరాష్ట్రాలలోను జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ భయంతోను, పక్షపాతంతోను కొనకుండా తమకు తోచినట్లుగా ప్రతివారు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటం మనవంటి దేశంలోనే జరుగుతుందన్నారు. ఇందుకుమనమంతా గర్వపడాలన్నారు. భారత్ సేవక్ సమాజ్ తరఫున ఎన్నో ఘనకార్యాలు నిర్వహింపబడి జయప్రదంగా పూర్తి కావించబడినవన్నారు. కార్యకర్తలు ఇంకా పట్టుదలగా కృషిసాగించాలని ఉద్బోధించారు. మూడవరోజు కార్యక్రమంకూడా జయప్రదంగా నిర్వహించారు. కార్యక్రమ లక్ష్యాలను

బస్సు యజమానుల రిట్ దరఖాస్తులు

హైకోర్టులో ప్రభుత్వ ప్రతివాదం దాఖలు

హైదరాబాదు, జనవరి 8. కృష్ణా జిల్లాలో బస్సు రవాణాను జాతీయం చేసే పథకం చెలదని బస్సుయజమానులు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ దరఖాస్తులకు ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలుచేసింది.

ప్రభుత్వం దాఖలుచేసిన కౌంటర్ అఫిడవిట్, ఆంతరంగిక శాఖ సహాయ కార్యదర్శి శ్రీ హెచ్. సి. బి. పాపారావుగారితో దాఖలైంది.

బస్సు యజమానులు దాఖలు చేసిన రిట్ దరఖాస్తులలో రాష్ట్రప్రభుత్వాన్ని మొదటి ప్రతివాదిగాను, రోడ్డురవాణా సంస్థను రెండవ ప్రతివాదిగాను పేర్కొన్నారు.

బస్సు రవాణాను జాతీయంచేయడంలో ప్రభుత్వాన్ని స్వార్థకాంక్ష ప్రేరితులుగా పేర్కొనే అవకాశం లేదనీ, అందువల్ల కృష్ణాజిల్లా బస్సు యజమానుల అభ్యంతరాలను విని నిర్ణయాలు చేసే అధికారం ప్రభుత్వానికి లేదని అనడానికి వీలులేదనీ, ప్రభుత్వం తన కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నది. బస్సుయజమానుల అభ్యంతరాలను విని నిర్ణయానికి వచ్చే అధికారం ముఖ్యమంత్రికి వున్నదనీ, ముఖ్యమంత్రి ఈవిధంగా చేయరాదని సుప్రీంకోర్టు తీర్పులో లేదనీ, స్పష్టం చేసింది

ముఖ్యమంత్రి ముందే ఒక నిర్ణయానికి వచ్చి బస్సు యజమానుల అభ్యంతరాలను త్రోసిపుచ్చలేదనీ, ఈ సందర్భంలో పూర్వాపరాలను చేయవలసిందని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ఉత్తరువులు, ఏదైనా ఒక సందర్భంలో పూర్వాపరాలను పరిశీలించవలసిందని క్రింది కోర్టును ఆదేశించినట్లుగా ఉన్నాయనీ, అంతిమతీర్పు ఒకసారి ఒక దరఖాస్తును విచారించిన న్యాయమూర్తి మరొకసారి దానిపై విచారణ జరపటానికి వీలులేదని చెప్పటంకాదని ప్రభుత్వం వాదించింది. హైకోర్టు వారు హాజరైనట్లుగా 68 వ సెక్షన్ క్రింద ప్రకటనమైన నోటీసు ఇవ్వకుండా ప్రభుత్వం తమ అధికారాలనుదాటివెళ్లగలుగుతుందని బస్సు యజమానులు చెప్పిన అభ్యంతరం తప్పని సూచించింది. ఇంతేగాక సుప్రీంకోర్టు తీర్పులో బస్సు రవాణాను జాతీయం చేయడానికి 1957 నవంబరులో రూపొందించిన పథకానికి అంతరాయం కలగలేదనీ, ఆ తీర్పు 1957 డిసెంబరు నెలలో జరిపిన విచారణను తిరిగి జరుపవలసిందని మాత్రమే ఆదేశించిందనీ ప్రభుత్వం వాదించింది.

అభ్యంతరాలను త్రోసి పుచ్చుతూ ముఖ్యమంత్రి చేసిన ఉత్తరువు తాత్కాలికమే కాదనీ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపే ప్రభుత్వ ఉత్తరువుకూడా భిన్నమైనదేనని, చట్టబద్ధమైన నిబంధనల తత్వానికి ఈ సందర్భంలో ముఖ్యమంత్రి తీర్పు ఫలితాలకు జాబులు అపార్థం అవాదిసున్నారు. చటంలోని 68 నిబంధన ప్రకారం దరఖాస్తు సమర్థమైన రవాణా సౌకర్యం వున్నదా లేదా అనేది తేల్చుకోవలసినది ప్రభుత్వ రవాణా సంస్థకాని అభ్యంతరాలు చెప్పేవారు కారు.

సుప్రీంకోర్టులో ఇంకా అపరిష్కృతంగా వుండిపోయిన సంవత్సరాలలో ఆ కోర్టువారి నిబంధనల ఉత్తరువును ప్రభుత్వం తు. తప్పకుండా పాటిస్తుంది. అయితే ప్రభుత్వం జరిపిన విచారణకు ఆ సందర్భాలలో అక్కడ జరగవలసిన విచారణలకు ఎట్టి సంబంధమూ లేదు. నిజానికి ఈ విచారణ ఆకోరు తీర్పులోగల ఆదేశాలనుపరించి జరిగింది.

ఇదేవిధంగా రోడ్డురవాణాసంస్థకూడా ఒక కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది.

తెలుగు కన్నడ భాషలకు ఒకే లిపి

లిపి సంస్కరణసంఘానికి ప్రభుత్వ సూచన

హైదరాబాదు, జనవరి 6

తెలుగు కన్నడ భాషలకు ఒకే లిపిని రూపొందించడానికి అవసరమైన చర్యలను గురించి కూడా ఆ లిపి సంస్కరణ సంఘం ఆలోచించవచ్చని ప్రభుత్వం సూచించింది.

విడికోయాంగాఖాళలో మంత్రి శ్రీ దాతార్ నెల్లూరుజిల్లాలోని శ్రీహరిగోట హరిజనుల స్థితిగతులను చూసివచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావు మంత్రికి అక్కడి పరిస్థితులను వివరిస్తున్నారు.

మద్రాసు షెరీఫ్‌గా నియమితులైన శ్రీ వి. ఎంబెరుమాళ్ చెట్టియారు గౌరవార్థం న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు అధ్యక్షతన సభ్యాన్వయ సభ జరిగింది. శ్రీ రాజమన్నారు ప్రసంగించారు. శ్రీయుతులు ఎ. యల్. ముదలియారు, శ్రీ ఎంబెరుమాళ్, శ్రీ వెంకటసుబ్బారావు, శ్రీమతి కె. జి. బాలా ప్రభృతులు కలరు.

మద్రాసు అభివృద్ధిలో ఆంధ్రుల ప్రముఖపాత్ర పరిగణన

షెరీఫ్‌గా శ్రీ ఎంబెరుమన్నారుచెట్టి నియామకం: శ్రీ రాజమన్నార్ ప్రశంస

మద్రాసు, జనవరి 6: మద్రాసు షెరీఫ్‌గా నియామకమైన శ్రీవ్యవసాయదారు ఎంబెరుమన్నారుచెట్టి గౌరవార్థం ఆతిథేయ సంఘంవారు ఈ సాయంత్రం విందు చేశారు. శ్రీ ఎంబెరుమన్నారు చెట్టిని అభినందించడానికి జరిగిన యీ సభకు ప్రధానవ్యాయమూర్తి శ్రీపి.వి.రాజమన్నారు అధ్యక్షత వహించారు. విందు అనంతరం మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు జాన్ ఆర్కాట్ లక్ష్మణస్వామి ముదలియార్ ఈ సంవత్సరానికి షెరీఫ్‌గా నియామకమైన శ్రీ ఎంబెరుమన్నారుచెట్టి నగరంలోని అతి ప్రాచీనమైన గౌరవ కుటుంబానికి చెందినవారనీ, వీరి కుటుంబం నగర అభివృద్ధికి ఎంతో తోడ్పడినదనీ చెప్పారు. గొప్ప సంప్రదాయంగల శ్రీ ఎంబెరుమన్నారుచెట్టి గొప్పది, ఘనత వహించినది అయిన ఈపదవికి నియుక్తులైనందుకు తాను ఎంతో గర్విస్తున్నానని జాన్ లక్ష్మణస్వామి ముదలియార్ అన్నారు.

అధ్యక్షుడు శ్రీ పి.వి. రాజమన్నారు ఇలా ప్రసంగించారు. "ఈ షెరీఫ్ పదవి ప్రధానంగా ఇంగ్లీషు సంప్రదాయానికి చెందింది. పదవ శతాబ్దంనుంచి వస్తున్నది. బ్రిటిష్‌పాలకులు ఈ పదవిని మన దేశానికి తీసుకువచ్చారు. ప్రారంభంలో షెరీఫ్‌కు చాలా ముఖ్యమైన బాధ్యతలు, విధులు వుండేవి. ఈనాడు ఆ విధులు తేలాయి. ఈ పదవిగౌరవం మాత్రం నిలిచివుంది. ఈ పదవికి ప్రత్యేకంగా అర్హతలు అంటూ ఏవీ నిర్ణయంకాలేదు. అయితే ఒక సంప్రదాయం మాత్రం ఏర్పడింది. మంచి ప్రాతకం, ధనంగల ప్రముఖవ్యాపారుని ఈ పదవికి నియమించడం ఆచారమైంది. ఈ "అప్పాయింట్"దృష్ట్యా మనకు శ్రీ ఎంబెరుమన్నారుచెట్టి ఈ పదవికి అన్నివిధాలా తగివున్నారు.

"ఈ పదవికి ఒక ఆంధ్రుని నియమించినందుకు మద్రాసు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ మహాపట్టణ అభివృద్ధికి రేమిరులు ఎంతగా కృషి చేశారో, తొండైడిజారో ఆంధ్రులూ అంతగా కృషిచేసి, తొండైడిజారన్న పద్యం సత్యమని రుజువుచేశారు. ఆంధ్రులలోను ఆర్యవైశ్యులపట్ల ఆరికవిద్యాభివృద్ధికి ఎంతో ప్రముఖ భూమిక నిర్వర్తించారు. మద్రాసు మనందరికీ చెందినది, ఆంధ్రులకు, తమిళులకు ఉన్నత ఈ పదవికి ఒక ప్రముఖ పౌరుడు నియామకమైనందుకు మనం అందరం సంతోషిందుదాము."

శ్రీ రాజమన్నారు ఆతిథేయ సంఘం తరఫున శ్రీ ఎంబెరుమన్నారుచెట్టికి ఒక రజతపళ్లేమును బహూకరించారు. తెలుగు పద్యాలో శ్రీ చెట్టికి జన్మాన పత్రాలను సమర్పించారు.

సరే ముత్తా వెంకటసుబ్బారావుగారు మాట్లాడుతూ "నలభై సంవత్సరాలుగా నాకు వీరి కుటుంబంతో పరిచయం వుంది. విద్యిబుద్ధి పదుపుకుంటూ వున్నప్పటినుంచీ వీరి కుటుంబాన్ని ఎరుగుదును" అన్నారు. నలభై రెండు సంవత్సరాల క్రితం ఆర్యవైశ్యుడొకడు కలిసిన రామానుజం చెట్టి షెరీఫ్‌గా నియమితుడైనాడని తిరిగి ఇన్నాళ్ళకు శ్రీ ఎంబెరుమన్నారు. చెట్టి ఈ గొప్ప పదవికి నియుక్తులైనందని శ్రీ వెంకటసుబ్బారావు చెప్పారు.

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. యస్. పి. అయ్యర్ ఇలా అన్నారు: "ఈ విధమైన గొప్ప పదవులకు సంప్రదాయ పద్ధతిగా పుంటున్న దుస్థితిని మనలో మేయరాదు. ఆ దుస్థితిని బట్టే ప్రజలు ఎవరెవరో తెలుసుకోగలుగుతున్నారు."

శ్రీ కె. వెంకటస్వామి నాయుడు, పుచ్చిండి పాండురంగయ్యచెట్టి, అబుల్ హసన్ ఖాన్ కొత్త షెరీఫ్‌కు అభినందిస్తూ మాట్లాడారు.

సభ్యులందరికీ కృతజ్ఞత తెలుపుతూ శ్రీ ఎంబెరుమన్నారు చెట్టి ఇలా అన్నారు. "షెరీఫ్ మా మాలుగా సామధ్యాతి సమాజ సేవలను ఏర్పాటుచేస్తూ వుంటారు. నేనీ పదవిలో వున్నకాలంలో ఆచారాలను పాటిస్తూ ప్రజలను సంఘటితపరచి, జాతీయ నిర్మాణ కార్యక్రమాలను ప్రజల ఆరోగ్యభాగ్యములను వృద్ధిచేయడానికి అన్నిరకాలను సమీకరించడానికి కృషి చేస్తాను."

శ్రీ పి. ఆదిశేషు వందనములర్పించారు. కుమార లలితారావు వృత్తి ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది.

మద్రాసు షెరీఫ్‌కు సత్కారం

మద్రాసు, జనవరి 7: శ్రీ వి. పెరుమాళ్ చెట్టి అండు సన్స్ మెస్సర్స్. హోల్ అండ్. రిటేలు మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ, దిటూబ్లిక్ లైట్స్, లిమిటెడ్ సంస్థల సిబ్బంది తమ యజమాని శ్రీ వి. ఎంబెరుమాళ్ చెట్టి మద్రాసు షెరీఫ్‌గా నియమితులైన సందర్భంలో పురస్కరించుకుని రేపటి సాయంత్రం కిడాంబి ప్రకాశ్ హోటల్ రూఫ్ గార్డెన్‌లో సత్కారం చేశారు.

నిరాహారదీక్ష ఫలితంగా గుత్తావల్లికి ఆరోగ్యకేంద్రం

బ్లాక్ ఉద్యోగులు చేసిపెట్టిన మేలు

[స్వకీయ విలేఖరి]

శ్రీకాకుళం, జనవరి 8: పాలకొండ అభివృద్ధి కేంద్రం ఉద్యోగులు నిరాహారదీక్ష వహించి గుత్తావల్లి గ్రామస్థులలో హృదయపరివర్తన తేగలిగారు. ఆ గ్రామంలో ఆరోగ్య కేంద్రానికి 2 ఎకరాల స్థలం, రు 10 వేలు కొఖ్కరం ఇస్తామన్న గ్రామస్థులు గత అక్టోబరు వరదలమూలంగా కలిగిన నష్టంవల్ల తమ వాగ్దానం నిలబెట్టుకోలేకపోయారు. దీనిపై ఉద్యోగులు గతనెల 28 న నిరాహారదీక్ష వహించారు. ఆ సాయంత్రమే గ్రామస్థులలో మార్పొచ్చింది.

శ్రీ చనపల రామచంద్రరావు 2 ఎకరాల స్థలం, రు 1000 కొఖ్కరం. శ్రీ సుగుసు బిల్లిరాజారావు రు 1000, శ్రీ చనపల సూర్యనారాయణ, రు 8 వేలు, శ్రీ బొడ్డేపల్లి మధుసూధనరావు రు 8 వేలు ఇచ్చారు. ఇంకా రు 2 వేలకు అభివృద్ధి కేంద్ర ఉద్యోగి, వారి సిబ్బంది ఇంటింటికీవెళ్ళి అడుగుతుంటే తగా శ్రీ పైడి సూర్యనారాయణ ఆనే పేదరైతు తనవద్ద 60 సెంట్లు భూమినీ రు 2 వేలకు వెంటనే క్రయపత్రంద్వారా ఆ సొమ్ము ఇచ్చేశారు.

గ్రామప్రజలు సిబ్బంది కలిసి ఊరి సింపు చేశారు. పరిసర గ్రామస్థులకు ఇది చాలా ఆశ్చర్యం కలిగించింది.

రైతుల భూములు లాక్కోవడం సోషలిజం గాబోదు

సహకారవ్యవసాయంఅభివృద్ధి నిరోధకమైన ఆలోచన అని రంగాగారి విమర్శ

(స్వకీయ విలేఖరి)

తెనాలి, జనవరి 5: ఆర్థిక స్వాతంత్ర్యసాధనకు, స్వయం పోషకత్వానికి కలగడానికి సోషలిజం దోహదం చేస్తుందిగాని, ఇవి ఉన్నవారిని కూడా లేనివారుగా మార్చేసి భూములు లాగివేయడం సోషలిజం గాబోదని శ్రీ యన్. జి. రంగా నిన్న ఒక బహిరంగసభలో చెప్పారు.

శ్రీ కె. కృష్ణారావు ప్రారంభం చేసిన ప్రస్తుతం ఉన్న వ్యవస్థను పరిరక్షాలా లేక పూర్తిగా మార్చివేసి ఒక నూతన వ్యవస్థను నిర్మించాలా అన్నది ఆలోచించాలని కోరారు. శ్రీ యన్. జి. రంగా ఇలా అన్నారు:

"సహకార వ్యవసాయం మొదలగు వాటినిగురించి మనం ఇప్పుడు చేస్తున్న ఆలోచనలు పోషలిజానికి దారితీయవు. ఈ ఆలోచనలు అభివృద్ధి నిరోధకమైనవి. అసలైన సోషలిజానికి కొనుగరిష్ఠ పరిమితులు నిర్ణయించడం. సహకార వ్యవసాయం చేసుకోమని ప్రోత్సహించడం, ఇవన్నీ చివరకు 'పంచాయతీలకి భూములు'

'భూముల ఏకీకరణ - సమిష్టి వ్యవసాయం' అన్న నినాదాలకు దారితీసి అసలు కొనుక్కు చెనా బల్లికచ్చిన ప్రతినిధివర్గం సభ్యులు శ్రీ వి. జె పటేల్, బొంబాయి సహకార సంఘాల రిజిస్ట్రారు, ఇద్దరూ కూడా చైనాలో సహకారం లేదనీ, పూర్తిగా ఏకీకరణే జరిగిపోయిందనీ తమ అభిప్రాయం వెలిబుచ్చారు."

"భూములకు పరిమితులు పెట్టమనే వాళ్లు ఇప్పటి ఆదాయాలకు ఎందుకు పెటరుగో వ్యక్తికి రు 80 వేలు గరిష్ఠ ఆదాయం పెటమని మేము సూచించాం. కాని శ్రీ నెహ్రూ నిరాకరించారు. ప్రభుత్వోద్యోగుల ఆదాయాలకు పరిమితులు పెటరాదని ఆయన చెప్పారు. అసలు ఈ పరిమితులు పెట్టటమే ఒక వ్యాధి. ఇది ఢిల్లీనుంచి వ్యాపిస్తున్నది. ప్రస్తుత పరిపాలనా వ్యవస్థలో ఏమీ సాధించలేం. ద్వితీయ ప్రణాళిక అనే ముసుగు క్రింద ప్రభుత్వోద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది."

సైనిక క్షేత్రాలపై రు 2½ కోట్లు దుబారా!

మీరట్‌లో పాలక్షేత్రం చూశాను. అది సైనికశాఖ అధ్యక్షుడు ఉన్నది చోటలో 28 సైనిక క్షేత్రాలున్నాయి వాటికి అయ్యే ఖర్చు పాలీబారు 2½ కోట్లు. తీరా యుద్ధే చెప్పుకో దగిన ఫలితాలు లేవు.

"చైనా, రష్యాలలో, ఉత్పత్తి గురించి ప్రచారం ప్రపంచంలోనంతా జరుగుతోంది. కాని ఆకర్షణీ కల్పిత సంఖ్యలే. మనం సాధించిన అభివృద్ధి దృష్టిలోకి తీసుకుంటే వారిది మనతో పోల్చటానికికూడా తగదు. ఈ వాదం అధికారాలకి పైనెయిగా వున్నది. మనుష్యులు మారుతున్నారు కాని మారటంలేదు. ప్రతివారిని వీరు లోంగదీసుకో గలుగుతున్నారుగాని వ్యవసాయదారులనూ చేతి వృత్తులవారినీ మాత్రంగాదు. ఇప్పుడు వీరిని కూడా అణగద్రొక్క వేదామని వీరి కోరిక."

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో గరిష్ఠ పరిమితులు, సహకార వ్యవసాయం, సరిగాంచి లేదు. పోలీసుగూడా నేనే స్వేచ్ఛను కోరుతున్నాను. ప్రాథమికరాష్ట్రాలపై రాజీఅంటూ పిల్లేదు."

శ్రీ కె. వీరయ్యవందనసమర్పించారు. సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ అలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. వివిధ కార్మిక సంఘాలు నివేదికపత్రాలు సమర్పించాయి. శ్రీ టి. శ్రీరాములు వందన సమర్పించారు.

అడవులలో పశువుల మేపకం

అనుమతులున్న రైతులకు కొత్త సదుపాయం

హైదరాబాదు, జనవరి 6: ఆంధ్రలోని అటవీ విభాగాలలోగాని, తెలంగాణాలోని అటవీ ప్రాంతాలలోగాని పశువులను మేపుకు నేందుకు అనుమతులు పొందిన గ్రామస్థులు, తమ పశువులు అనుమతి పొందిన విభాగాలలోను, ప్రాంతాలలోను కొత్త పరిసర విభాగాలలోగాని, ప్రాంతాలలోగాని మేపినప్పుడు, అదనంగా డబ్బు చెల్లించవలసిన అవసరంలేదని ప్రభుత్వం ప్రకటించింది.

లోగడ అటవీశాఖ ఇచ్చిన అనుమతుల వనుసరించి గ్రామస్థులు తమ పశువులను నిర్ణీత ప్రాంతాలలోనే మేపుకునే అవకాశం ఉండేది కాని గ్రామస్థుల విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇప్పుడు ప్రభుత్వం పైవిధంగా నిర్ణయించింది. దీనివల్ల పశువులు అనుమతి పొందిన అటవీ ప్రాంతాలలో కొత్త పరిసర ప్రాంతాలలో మేసినప్పుడు గ్రామస్థులు రెండవసారి డబ్బు చెల్లించవలసిన ఇబ్బంది తీరిపోయింది

హరిజనులలో ఐక్యత

బి. యస్. మూర్తి విజ్ఞప్తి

విశాఖపట్టణం, జనవరి 8: కంజేటలో శ్రీ బి. యస్. మూర్తి గతనెల 27 న హరిజనులు స్వాగతమిచ్చారు. శ్రీ మూర్తి తమ సందర్శనంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను సరిగా వినియోగించుకుని వృద్ధిలోకి రావాలని నడిగా కోరారు. ఐక్యత ముఖ్యమని సూచించారు. సమస్యలలో మూడాచూర్పులు వస్తున్న సంగతిని గుర్తించాలన్నారు. వ్యవసాయకృషిపై ఎక్కువగా ఆధారపడాలని చెప్పారు. హరిజనుల సంఘం శ్రేయస్సుకుని పటిష్టం చేయాలన్నారు. కేంద్రంలో శ్రీ నెహ్రూ, శ్రీ పంత్ వంటి జాతుండి హరిజనుల మేలుకై ఎన్నో పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వాలు మాత్రం అంతగా ఎక్కువగా ఏమీ చెయ్యలేకపోతున్నవని చెప్పారు.

నందికొట్కూరు తాలూకాకు చెందిన మరమ్మతులు చేయాలని నిర్వహించిన మహాబహిరంగసభ

కర్నూలు, జనవరి 4: నందికొట్కూరు తాలూకా కుర్రమంలో నీటి తగవుల మహాసభ ఇటీవల జరిగింది. శ్రీ ఎర్రూరుసుబ్బారెడ్డి అధ్యక్షతన వర్షాభావ పరిసరప్రాంతాల ప్రజల ప్రతినిధులు పలువురు వచ్చారు.

యర్రమఠం చెరువు, కుమ్మరిపుంట మరమ్మతుచేయాలనీ పంగమేశ్వరానికి పగిడ్యాలనుంచి రహదారి నిర్మాణం చేయాలని ప్రతినిధులు అర్థించారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ ఇవి స్వల్పమైన కోర్కెలగనుక ప్రభుత్వం వీటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించగలదన్నారు. ప్రజల కుటుంబనియంత్రణను బాగా అనుసరించాలనికోరారు. శ్రీ అయ్యపురెడ్డి మాట్లాడుతూ కరవు సాధిస్తున్నవి అంత ఘనకార్యాలేమీ గావని వారి నిత్యావసర ఆహార పదార్థాలు కూడా ఆంధ్రనుంచి పోతలపండేవని చెప్పారు.

శ్రీ యన్. వి. లింగం, బి. కృష్ణమూర్తి, యం. బసివిరెడ్డి, గారలు ఉపన్యసించారు. ప్రారంభంలో శ్రీ పాలూరు రామయ్య స్వాగతమిచ్చారు. కొటిపాడు గ్రామ బుర్రకథ దళం వారు బుర్రకథ చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎ. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

తిరుపతి, జనవరి 7: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యర్థాన 1958 డిసెంబరు మాసంలో జరిగిన ఎం బి. బి. ఎస్. పరీక్షలలో దిగువ నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులయ్యారని రిజిస్ట్రార్ ప్రకటించారు.

మొదటి ఎం. బి. బి. ఎస్.

(2 పార్టు)

(ప్రథమశ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయశ్రేణి: 1 రు టు 18 21 27 29 30 32 33 35 36 38 టు 41 44 టు 46 48 50 51.

ఎనాటమీలో ఉత్తీర్ణులు: 3 4 17 25 47 49 58.

ఫిజియాలజీలో ఉత్తీర్ణులు: 14 18 18 24 52.

రెండవ ఎం. బి. బి. ఎస్.

(1 పార్టు పూర్వకాలీన)

1 నుంచి 12 14.

సిటీ సివిల్ కోర్టు, మద్రాసు

O S No 1156/58

వాది: శ్రీరాములురెడ్డి.

ప్రతివాది: పి. మోహన్‌రాజ్ (ట్రాక్టర్ మెకానిక్ & డ్రైవర్, ఫార్మింగ్ & మెషినరీ కంపెనీ, విజయవాడ.

తేదీ 6-4-50న్న 29-4-50న్నుగల ప్రాథమిక పరిశోధనా తాలూకు నోటీసులు జగన్నాథ రు. 1406-14-0, రు. 894-13-0 వరకే రు. 1801-10-0 లు రాబట్టుకొన్న ప్రతివాదిపై దాఖలుచేసిన పైదావా 9-1-59న 1వ అసిస్టెంటు జడ్జిగారి దుముట విచారణకై వాయిదా చేయబడినది.

బి. శ్రీనివాసరావు, వాది అడ్వకేటు.

మార్షల్, సన్సు & కంపెనీ (ఇండియా) లి॥
8, సెకండ్ లైన్‌బీచ్, మద్రాసు-1.
మా టెలిఫోన్ నెంబర్లు యీ క్రింది విధముగా మార్చబడినవని తెలియపరచుకొనగోరుచున్నాము.
21337
మరియు
21338

బి. ఓ. బి. వారి 3 సంవత్సరాల
స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికెట్లలో మీడబ్బు పెట్టుబడిపెట్టండి
* అయి నెలల కొకసారి వడ్డీ తీసుకొనవచ్చును.
* పరిపక్వకాలమునకు ముందే, అంతవరకు చేరిన వడ్డీ నష్టపోకుండ, మీ సొమ్ము వాపసు తీసుకొనవచ్చును.
* సామాన్యమైన వడ్డీ రేటుకు అప్పులు తీసుకొనవచ్చును.
* రు 50, 100, 500, 1000 మొత్తాలలో లభించును.
పూర్తి వివరాలకు మీ సమీపమున గల బ్రాంచీలో అడగండి.
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసు
భర్మన్ ఎం. పిలి. ముత్తయ్య
జనరల్ మానేజరు సి. పి. దొరైకన్ను

బందరువద్ద కొత్త సముద్రం పాయ స్థిరీకరణకు పూనిక

ఈ ప్రణాళికలో 2 లక్షలు కేటాయింపు: మరో రు10 లక్షలివ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 6: బందరులో సముద్రంనుంచి కాలువ వరకు ఏర్పడిన పాయను స్థిరంగా కట్టడిట్టం చేయడానికి రు 12 లక్షల కేటాయింపు చేయడానికి రాష్ట్ర రవాణాశాఖల మంత్రి శ్రీ ఎం. వరసింగరావు చెప్పారు.

ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం మరో రు 10 లక్షలు ఇవ్వాలనీ, ఈ సహాయం చెయ్యకపోతే బందరు రేవు దెబ్బ తినగలదనీ మంత్రి చెప్పారు.

శ్రీ వరసింగరావు ఇంకా యిలా చెప్పారు: "బందరు కాలువ నుంచి సముద్రం రేవుదాకా మూడు మైళ్ళ దూరం ఇసుకను కోసి తిన్నగా కాలువ మార్గాన్ని మార్చాలని చిరకాలముగా ఒక పథకం ఆలోచనలో వుంది. దివంగతుడు గరి అక్టోబరులో వచ్చిన గాలి వానతో సముద్రపు ఇసుకను కోసి, కాలువతో కలిసిపోయింది. అందువల్ల పడవలు ఎనిమిది మైళ్ళు ప్రయాణము చ

గంటల పంచాంగం

నిలంబనామ సం॥ పుష్యశుద్ధ ౫॥ చతుర్దశి
1959 సం॥ జనవరి 8 గురువారం
సూ॥ చతుర్దశి 18-12 మూల 15-28
వర్జ్యం 18-59 ల 15-28 వ. వర్జ్యం
24-30 ల రా 2-0 వ.
బు॥ అమావాస్య జనవరి 9 శుక్రవారం
సూ॥ అమావాస్య 11-4 పూ మ 14-4
వర్జ్యం 21-44 ల 28-16 వ.

ఆంధ్రపత్రిక

ఓడలేయని యోధరింటికి
పరవళ్ళు త్రొక్కియును తన మనంబున కగు దా
కౌశలుడు నని పీయుపనికి
పరాయణుడు పరకుదర పద్మముల కెల్లన్
(మయూరభరతము

నిలంబనామ సం॥ పుష్యశుద్ధ ౫॥ చతుర్దశి
గురువారం

భూమిసంస్కరణలు

భూమి సంస్కరణలకు సంబంధించిన వివిధ ప్రతిపాదనలను పరిశీలించి సమగ్రమైన పథకాన్ని తయారుచేయడానికి అఖిలభారత కాంగ్రెసుసంఘము నియమించిన ఉపసంఘం నివేదిక అత్యంత నిరుత్సాహకరంగా వున్నది. ఉపసంఘం ప్రతిపాదనలను అమలుజరిపితే ఉత్పత్తి పెరుగుతుందనే విశ్వాసానికి ఆధారంలేదు. ఇంతవరకూ వివిధ రాష్ట్రాల పరిశీలనలో వున్న ప్రతిపాదనలే ఉపసంఘ ప్రతిపాదనలకంటే కొంతవరకు న్యాయంగావున్నట్లు కన్పిస్తుంది. వ్యవసాయదారులకు, ప్రభుత్వానికి మధ్య "దళారులు" వుండరాదని, కౌలుదారులకే భూమిమీద హక్కు వుండాలని, స్వంత కమతాలకు గరిష్ఠపరిమితి వుండాలని, ఈ సంస్కరణలు అన్ని ఈ సంవత్సరం ఆఖరులోగా పూర్తికావాలని కాంగ్రెసు ఉపసంఘం సూచించినది. ప్రకారం దేశంఅంతటా భూమి సంస్కరణలు అమలు జరిగితే వ్యవసాయోత్పత్తి వృద్ధిఅవుతుందని ఉపసంఘం అభిప్రాయపడినది. కాంగ్రెసు కార్యవర్గము ఈఅభిప్రాయముతో ఏకభవించినది. నాగపూర్‌లో జరుగుచున్న అఖిలభారత కాంగ్రెసు మహాసభ కార్యవర్గం సిద్ధంచేసిన తీర్మానాన్ని ఆమోదిస్తుంది. రాష్ట్రప్రభుత్వాలు ఈ తీర్మానం ప్రకారం శాసనాలను తయారుచేయవచ్చును.

భూమి సంస్కరణలమీద క్రిందటి అయిదారు సంవత్సరాలుగా చర్చలు జరుగుచున్నవి గనుక, కొత్త ప్రతిపాదనలపై ప్రత్యేకంగా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనవలసిన అవసరము లేదని రాష్ట్రప్రభుత్వాలు భావింపవచ్చును. ప్రజాప్రతినిధులేపరిశీలించి శాసనాన్ని ఆమోదింపవచ్చును. 1960 సంవత్సరం నుంచి భూమి సంస్కరణలు అమలు జరుగవచ్చును. అటుతరువాత గాని వ్యవసాయోత్పత్తి, ఈ సంస్కరణల ఫలితంగా, ఎంత పెరిగినదీ తెలియదు. కాంగ్రెసు ఉపసంఘము, కాంగ్రెసు కార్యవర్గము ఒక్క విషయాన్ని మాత్రము అంగీకరించినట్లు కన్పిస్తున్నది. భూమి సంస్కరణలపై ఖచ్చితమైన ప్రతిపాదనలు రూపొందనందువల్ల, వ్యవసాయదారులకు భవిష్యత్పరిణామాలను గురించి అనేక అనుమానము లుండుటవలన వ్యవసాయోత్పత్తి దెబ్బతిన్నదని కాంగ్రెసు ఉపసంఘం గుర్తించినది కనుక ప్రస్తుత అస్థిమిత పరిస్థితిని తొలగించడానికి చర్యలను వెంటనే తీసుకొనవలసి యుండును. అంతవరకు కాంగ్రెసుఉపసంఘ ప్రతిపాదనలతో అంగీకరింపనివారుండరు. అయితే ఈ సంస్కరణలు అట్టి అస్థిమిత, అనిర్ణయ పరిస్థితులను ఎంతవరకు తొలగించగలవో మున్ముందు గాని విదితముగాదు. అనిర్ణయ, అస్థిమిత పరిస్థితులు తొలగిపోయిన అనంతర పరిస్థితి వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి ఎంతవరకు తోడ్పడునో అనుభవంమీద గాని అధికారులు గ్రహింపలేరు.

స్వంత కమతాలకే గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తున్నారు గాని, భూమిపై వచ్చే ఆదాయానికి గరిష్ఠపరిమితిని నిర్ణయించడం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఈ వాదంలోని తర్కం వారికి మాత్రమే విదితం. ఏ పట్టాదారునకు గాని సంవత్సరానికి 3600 రూపాయలకు మించి ఆదాయం రాగల భూమి వుండరాదని మైసూరు ప్రభుత్వం నిర్ణయింపనున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఆదాయ పరిమితిని పెంచినా, స్వంత కమతాల విస్తీర్ణానికి పరిమితిని నిర్ణయించడానికి ఆదాయాన్నే లెక్కలోకి తీసుకొనడం జరుగుచున్నది. యదార్థ విషయాలు ఇలా వుండగా ప్రధానమంత్రి ఆదాయానికి గాక, కమతం విస్తీర్ణానికే గరిష్ఠపరిమితిని నిర్ణయిస్తున్నారని ఎలా వాదించగలరో తెలియదు. అంతేగాదు. భూమిపై రాగల ఆదాయానికి పరిమితిలేదని, పది ఎకరాల భూమిపై ఎంతైనా సంపాదించవచ్చునని ప్రధానమంత్రి భావిస్తున్నట్లు కన్పిస్తుంది. శాస్త్రవిజ్ఞానాన్ని, ఆధునిక పరికరాలను వినియోగించి వ్యవసాయం చేస్తున్న దేశాల్లో పంటను ప్రమాణంగా తీసుకుని, ఆ ప్రమాణాన్ని భారతీయ వ్యవసాయదారుల సాధించగలరుగదా అని శ్రీ నెహ్రూ భావించుచుండవచ్చును. భారతీయ వ్యవసాయదారులు ఆ ప్రమాణాన్ని సాధించడానికి ప్రభుత్వం వారికి ఎంతవరకు, ఏవిధంగా తోడ్పడుచున్నది?

దున్నేవానికే భూమి అనే నినాదం ఇకమీదట శాసనం కానున్నది నినాదం ఆధారంగా శాసనం చేయనున్నప్పుడు ఒక వ్యవసాయదారుడు ఎంత భూమిని సాగుచేయగలడో ప్రభుత్వం నిర్ణయింపవలసి వుంటుంది. ఇందుకు సంబంధించి నంతవరకు ప్రభుత్వం విచారణే జరుపలేదు.

పెట్టుబడిని పరిమితంచేయడం వల్ల లాభాలను పరిమితం చేయడం లేదని వాదించడం, ఒక పారిశ్రామికుడు ఒకే పరిశ్రమను నిర్వహించగలడని రాష్ట్రప్రభుత్వాలు భావింపవచ్చును. ప్రజాప్రతినిధులేపరిశీలించి శాసనాన్ని ఆమోదింపవచ్చును. 1960 సంవత్సరం నుంచి భూమి సంస్కరణలు అమలు జరుగవచ్చును. అటుతరువాత గాని వ్యవసాయోత్పత్తి, ఈ సంస్కరణల ఫలితంగా, ఎంత పెరిగినదీ తెలియదు. కాంగ్రెసు ఉపసంఘము, కాంగ్రెసు కార్యవర్గము ఒక్క విషయాన్ని మాత్రము అంగీకరించినట్లు కన్పిస్తున్నది. భూమి సంస్కరణలపై ఖచ్చితమైన ప్రతిపాదనలు రూపొందనందువల్ల, వ్యవసాయదారులకు భవిష్యత్పరిణామాలను గురించి అనేక అనుమానము లుండుటవలన వ్యవసాయోత్పత్తి దెబ్బతిన్నదని కాంగ్రెసు ఉపసంఘం గుర్తించినది కనుక ప్రస్తుత అస్థిమిత పరిస్థితిని తొలగించడానికి చర్య

సోషలిస్టు సమాజ నిర్మాణమే ప్రణాళిక లక్ష్యం

ఈ విషయాన్ని ప్రజలకు అసందిగ్ధంగా విశదపర్చాలని కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

సంపద సమీకరణకు పటిష్టాత్ర కార్యక్రమం

అభయంకర్ నగర్, జనవరి 6: దేశంలో ప్రజాస్వామిక సోషలిస్టు సమాజ నిర్మాణంలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనవలసిన అవసరాన్ని గురించి, వ్యవసాయోత్పత్తి పెరిగినట్లయితే రైతు ఆదాయాలు తగ్గకుండా చూడవలసిన అవసరం గురించి అంగబలాన్ని సరిగ్గా వినియోగించుకుంటూ పెట్టుబడులను అధికం చేసుకోవలసివున్న అగత్యాన్ని గురించి, కాంగ్రెస్ కార్యవర్గం మూడో ప్రణాళికను గురించి చేసిన తీర్మానంలో విశదం చేసింది.

మూడు వారాల క్రింద వీరు ప్రకటించిన తీర్మానంలో ఇప్పుడు జరిగిన మార్పులలో ఇవి కొన్ని ముఖ్యమైన మార్పులు. ఈ మార్పులను చేయడమే గాక కార్యవర్గం ఈ తీర్మానోపసంహార భాగంలో ఇట్లా పేర్కొంటున్నది ప్రజాస్వామిక సామ్యవాద సమాజ నిర్మాణ లక్ష్యాన్ని ప్రజలముందు అసందిగ్ధంగా వివరించాలి. సర్వ ప్రణాళికా వ్యవహార లక్ష్యమూ ఇదేనని చెప్పాలి వ్యక్తి, సమష్టి కృషులదృష్ట్యా సోషలిజం అంటే ఏమిటో గూడా ప్రజలకు తెలియు జెయ్యాలి. వ్యక్తి అవసరాలు, కోర్కెలు, సమాజం అవసరాలు, కోర్కెల గురించే గాక, వ్యక్తిస్వాతంత్రి విధులు, సమాజం బాధ్యతల విధులు ఏమిటో తెలియజేస్తూ, ఈ అవసరాలను సాధించడానికి జరగవలసివున్న పనిని గూర్చి గూడా ప్రజలకు తెలియజెయ్యాలి.

సంపద సమీకరణకు పటిష్టాత్ర కార్యక్రమం

కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో పటిష్టాత్ర కార్యక్రమాన్ని ఒకదాన్ని, సంపత్ సమీకరణంకోసం సంపత్ నిర్వాహకుల కోసము ప్రపంచించింది. ఆ మార్గాలు ఈ విధంగా వున్నాయి: (1) ప్రభుత్వ పరిశ్రమలను వ్యాపారాలను పరిగ్గా నడిపి, ప్రభుత్వ రంగంలో కార్యక్రమాలను నిర్వహణం కోసం ఎక్కువ ధనం వచ్చేటట్లు చూచుకోవాలి (2) దిగుమతులపై గట్టి ఆదుపు వుంచాలి. సాధ్యమైనంతలో దిగుమతి సుంకాలను పెంచాలి (3) జీవిత భీమా వ్యాపారాన్ని అధికం చెయ్యాలి (4) ప్రజలు ముఖ్యావసరాలను తీర్చేందుకుగాను ఉత్పత్తిపద్ధతులను పటిష్టపరచెయ్యాలి (5) పెట్టుబడిదారీరంగంలో లాభాలను అదుపుచెయ్యాలి. చేసిన పనికి తగినట్లు జీతాలు, వేతనాలు ముట్టేటు చూడాలి. దేశంలో ఉత్పత్తి దశినుబట్టే, పరిస్థితులనుబట్టే, ఈ నిర్ణయం జరగాలి. (6) పెట్టుబడులు, గుబారా భవనాల నిర్మాణాన్ని నిరుత్సాహపరచాలి.

రైతులకు ప్రోత్సాహం

ఈ కార్యక్రమంలో ఇంకా కొంత అంశాన్ని చేరుస్తూ, ఆ అంశాన్ని ఇట్లా వివరించింది: భూములు పెరగకుండా తగిన పనులు చేయవలసిన అవసరం వున్నప్పటికీ, వ్యవసాయోత్పత్తి పెరుగుదలతో రైతులకు వచ్చేఆదాయం పడిపోకుండా చూసుకోవలసి వుంది. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగేందుకుగాను రైతాంగానికి తగు ప్రోత్సాహం ఇవ్వాలి. ఉత్పత్తి పెరిగితే, ఆదాయం కూడా పెరుగుతుందని వారికి తెలిసేట్లు చెయ్యడమే గాక, అందుకు తగిన ప్రేరేపకాలకు గూడా వారికి చూపించాలి."

చేసేపనికి తగ్గ వేతనాలు

ఈ తీర్మానాన్ని ఆమోదించేముందు కార్యవర్గం దీన్ని గూర్చి బహిరంగ చర్చను జరిపింది. పైన పేర్కొన్న మట్టుమాత్రి కార్యక్రమాన్ని గురించి, అంగులోను ముఖ్యంగా వేతనాలను జీతాలనుగురించి వున్న భాగాన్ని గురించి పెదర్చ జరిగినట్లు తెలుసోంది ఈ వేతనాలను, జీతాలను గురించి వున్న అంశాన్ని తీర్మానంలో చేర్చేముందు, అందువల్ల జరిగే కార్మికులకు సదుపాయాలదృష్ట్యా, దీని అర్థం ఎట్లా పర్యవసిస్తుందో ఆలోచించాలని. అట్లా పూర్తిగా ఆలోచించిగానీ, దీన్ని తీర్మానంలో చేర్చడంకు వీలు లేదని కొందరు సభ్యులు వాదించారు మరి కొందరు దీన్ని తీర్మానంలో వుంచి తీరాలని, పనివాడు చేస్తున్నపని, అతనికి ముట్టేకూలికి సంబంధం కుదర్చవలసిన అవసరం వుందిగనుక, ఈ అంశం లేకపోతే, ఈ కార్యక్రమం పరిపూర్ణంకాదని వాదించారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ రెండోవాదాన్ని బలపరిచారు. అయితే అనతిలేవాళ్లే అభిప్రాయాన్నిగూడా పాటించి, "చేసిన పనిమీద, ఉత్పత్తిమీద" అన్న మాటలకు ముందు "ఎక్కువగా ఆధారపడి" అన్న యోగ్యతా వాక్యాన్ని చేర్చారు.

పెట్టుబడిదార లాభాలు

పెట్టుబడిదారీరంగంలో లాభాల మీద ఆదుపు వుండాలన్న అంశాన్ని గూర్చి కొంతచర్చ జరిగింది. దీన్ని గూర్చి తీవ్రభేదాలు బాగా జరిగాయి రెండు పార్టీలు దీన్ని మార్చాలని. ఒక పార్టీ అసలు ఈ కార్యక్రమంలోంచి ఈ అంశాన్ని తొలగిస్తే బాగుంటుం దనుకున్నారు. కాని చివరకు జరిగిన చర్చలలో – అవి పరిష్కారం చెయ్యవచ్చునని విరు భావిస్తున్నారు

నిత్యావసర వస్తువులకు న్యాయమైన ధరలు

కార్యవర్గం ఆమోదించిన ఈ తీర్మానంలో వున్న మరికొన్ని ముఖ్యవిషయాలు ఈ విధంగా వున్నాయి ప్రణాళికా నిర్వహణం దృష్ట్యా ఆహారధాన్యాలు, బట్టలు, మొదలైన అవసరవస్తు జాతం ధరలు సబబుగా వుండేటట్లు చూచుకోవాలి

రెండో ప్రణాళిక నిర్వహణంలో మిగిలివున్న రెండేండ్లలోను దేశంలో ఇనం దాపు డు ఉద్యమాన్నిగురించి బాగా ప్రచారం చేయాలి. పరిశ్రమలకు, వ్యవసాయానికి నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించాలి.

దేశంలో పెట్టుబడి అధికం అయితే నేగాని, నిరుద్యోగం మొదలైన బాధలు తొలగవు ఈ పెట్టుబడులు ఎంతగా ఎక్కువ అవుతే, అంతగా మనం అభివృద్ధి చెందుతున్నామని తెలుసుకోవాలి అంతే జనంయొక్క గుణశ్రేష్ఠతి మీద గూడా ఈ అభివృద్ధి లక్షణం ఆధారపడి వుంటుంది. జనం యొక్క నేర్పు, శిక్షణ కలిపడి పనిచేసే తనం, సామర్థ్యం— ఇవన్నీ అభివృద్ధికి ఉపకారాలు.

"విదేశీ సహాయంమీద ఆధారపడి పనులు నిర్వహించుకు వస్తే క్షేమమూ కాగు; వాంఛనీయము కాదు. అందువల్ల దేశంలో జనం దాచుకున్న డబ్బుతో, ఈ పెట్టుబడి అధికం అయ్యేటట్లు చూచుకోవాలి అంతే గాక ఈ పెట్టుబడి నిర్మాణకార్యంలో అంగబలాన్నిగూడా బాగా ఉపయోగించుకోవాలి ముఖ్యంగా పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. గృహ పరిశ్రమలు, గ్రామ పరిశ్రమలు. భూమి సారసంరక్షణం, భూమిని సాగుబడిలోనికి తీసుకురావడం, కాల్వలు త్రవ్వడం, చెరువులు బావులు త్రవ్వడం, గట్లు కొయడం, అడువులు వేయడం, చెట్లు కొట్టడం, గృహ నిర్మాణం, రోడ్డు నిర్మాణం, మొదలైన కార్యక్రమాలలో ఈ అంగబలాన్ని బాగా ఉపయోగించుకోవచ్చు.

కాంగోలో తిరుగుబాటు: 30 మంది ఆఫ్రికన్ల వధ

విపరీతంగా బెల్జియన్ సైన్యాల రాక: 'అబాకో' నాయకుల అరెస్టు

బ్రస్సెల్స్, జనవరి 6: బెల్జియన్ కాంగో రాజధాని లియోపాల్డ్ విల్లేలో తిరుగుబాటు జరిపిన సందర్భంలో బెల్జియన్ సైనికులు 30 మంది ఆఫ్రికనులను చంపారు.

ఈ నగరానికి బెల్జియం ప్రభుత్వం విపరీతంగా సైన్యాలను పంపుతోంది కాంగో ప్రజలకు చెందిన అబాకో సంస్థ నాయకుడు కనబడునను అరెస్టుకు వారంట్ జారీచేశారు. ఈసంస్థ ఉపాధ్యక్షుడు డేనియల్ కంజాను అరెస్టుచేశారు.

ఈ సంఘర్షణ మొన్నరాత్రి ప్రారంభమైంది యూరపియన్లు కొందరు గాయపడ్డారు సుమారు నూరుమందికి పైగా ఆఫ్రికనులను గాయాలు తగిలాయి. నగరంలో నిన్నటినుంచీ కర్ఫ్యూను అమలుచేశారు.

లియోపాల్డ్ విల్లేలో 30మంది ఆఫ్రికనులను దంపివేసి ఇక్కడనుండి వేరు అధికార ప్రకటన వెలువడింది.

నేటి ఉదయానికి పరిస్థితి చాలవరకు చక్కబడినట్లు బెల్జియం అధికారవర్గాల ద్వారా తెలిసింది

నగరంలోని ఏడు మండలాలలోను నాలుగు మండలాలలో సంఘర్షణ జరిగింది

బెల్జియం పోలీసులు, సైన్యాలు ఆఫ్రికనులను పూర్తిగా అణచివేస్తున్నట్టు కూడా వీరు చెప్పారు యూరపియన్ ఫ్యాక్టరీలలో పనిచేసేవారిలో చాలామంది పనులలోనికి వెడుతున్నారట.

ఆగ్నేయ కాంగోలోని కామిగా ప్రావరంలోని సైనిక పటాలాన్ని లియోపాల్డ్ కు పంపారు. నిన్న కొంతి సైనికులు వచ్చి, యూరపియనులున్న ప్రాంతాలలో కాంపులు ఉన్నారు.

ఆఫ్రికనులు ఒకరితో ఒకరు సంఘర్షణ పడడం వలనే మరణాలు సంభవించాయని బెల్జియం ప్రభుత్వం వాదిస్తోంది.

ఈ అల్లర్లకు 'అబాకో' ఆఫ్రికన్ రాజకీయోద్యమ నాయకుడైన కసబువు కారకుడనీ, అందువల్ల ఈయనను మండలాధికార పదవినుండి బర్తరఫ్ చేశారనీ ప్రకటించారు. లియోపాల్డ్ నగరములోని ఒక మండలానికి ఈయన ఎన్నికయ్యారు. ఈయన కాంగోవదిలి ఆగ్నేయ దిశకు పారిపోయినట్టు, ఈయన అరెస్టుకు వారంట్ జారీ చేసినట్లు తెలిసింది

ఇంటనే పార్లమెంటును సమావేశపరచ వలసిందని బెల్జియన్ సోషలిస్టు పార్టీ ప్రతినిధి బరం ప్రధాన మంత్రి గాస్టన్ ఐస్కెన్సును కోరింది.

లియోపాల్డ్ లో పరిస్థితి నేటితో పూర్తిగా కుదుట పడుతుందనీ, పోలీసులు, సైనికులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారనీ బెల్జియం రక్షణ మంత్రి కౌర్నిలిస్ అన్నారు.

300 మంది ఆఫ్రికనుల అరెస్టు

లియోపాల్డ్ విల్లె, జనవరి 6: ఈ నగరంలో ఆది, సోమవారాలలో 300 మంది ఆఫ్రికనులను వరకూ అరెస్టు చేసినట్టు ఈ నగర పరిపాలనా అధికారి జనరల్ టార్ఫ్ తెలిపారు.

ఈ సంఘర్షణలో చనిపోయిన, గాయపడినవారి సంఖ్య స్పష్టంగా తేలలేదన్నారు.

ప్రభుత్వమిచ్చిన స్థలంలో హరిజనుల ఇండ్లకు శంకుస్థాపన

జామి జనవరి 6: ఈ గ్రామంలో హరిజనులకు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన 3 ఎకరాల స్థలంలో ఇండ్లు కట్టటానికి నిన్న శంకుస్థాపన జరిగింది విశాఖజిల్లా హరిజన సేవాసంఘం ఆధ్వర్యంలో శ్రీ జి. బి. అప్పారావు (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు ఈ సందర్భంలో పూరగింపు అల్పాహారం జరిగాయి ఈ ఇండ్లకు ఒక్కొక్కదానికి ప్రభుత్వం రూ. 500/- లు మంజూరు చేసివున్నాయి. తాలూకా హరిజన సేవకసంఘం ప్రచారంలో శ్రీ బి పోలయ్య ప్రభుత్వం హరిజనులకు చేస్తున్న సహాయాన్ని ప్రశంసించి, కృతజ్ఞత వెల్లడించారు.

రాష్ట్రంలో వినియోగమయ్యే ధాన్యం

అమ్మకం పన్ను 3 నయా పైసలకు తగ్గింపు

హైదరాబాదు, జనవరి 6 రాష్ట్రంలో నేనినియోగమయ్యే ధాన్యం, లేక బియ్యం అమ్మకంపై వ్యాపారస్థులు చెల్లించవలసిన పన్నును తగ్గించి. రూపాయకు మూడు నయా పైసలు చొప్పున నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం 1957 అమ్మకం పన్ను చట్టంలోని 8 వ సెక్షన్ (బి) క్లాజ్ వనుపరించి ప్రకటించింది.

అయితే వ్యాపారస్థులు పై సౌకర్యాన్ని పొందేందర్భంలో, చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం తలపెట్టే నిబంధనలను పాటించవలసి ఉంటుంది. తాము కొనుగోలు చేసిన పరుకు రాష్ట్ర అవసర లకోసరమేనని వ్యాపారస్థులు ఋజువు చేసుకోవాలనీ, ధాన్యాన్ని బియ్యంగా మరపట్టించినంత మాత్రాన ఆ విధంగా ఋజువు చేసుకున్నట్లుకాదనీ ప్రభుత్వం వివరించింది.

ఆంధ్రప్రదేశ్ లో వ్యాపార కేంద్రాలు కన్న అంతర్రాష్ట్ర ధాన్యం వ్యాపారములు 1956 కేంద్ర అమ్మకం పన్ను చట్టం 8 వ సెక్షన్ 1 వ సబ్ సెక్షన్ అనుసరించి వ్యాపారం సాగించే సందర్భంలో వారు ఇతర రాష్ట్రాల పన్నులు చెల్లించ నవసరం లేదని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ వ్యాపారస్థులు తాము చేసే ధాన్యం లేక బియ్యం వ్యాపారం పై 1957 ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టంక్రింద రూపాయకు నాలుగు నయా పైసలు చెల్లించినట్లుగానీ, చెల్లించవలసి ఉన్నటుగానీ తగు అధికారులవద్ద ఋజువు చేసుకోవలసి ఉంటుందని ప్రకటనలో ఉంది.

బుల్గానిన్ చేతప్పు ఒప్పుకోలు

త్రికరణశుద్ధిగా జరగలేదట

మాస్కో, జనవరి 6: క్రిందటి నెల 15 వ తేదీన మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘ సమావేశంలో పోలియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు. బుల్గానిన్ తప్పుఒప్పుకోలు విమర్శించారు.

ఆయన తప్పును పూర్తిగా త్రికరణ శుద్ధిగా ఒప్పుకోలేదనీ, ఆయన చెప్పిన విషయానికి నిదినియమాలు లేవనీ, అబద్ధమని వీరు విమర్శించారు

ఈ సమావేశంలో నాయకుల విమర్శను రికార్డుచేసి, పెడు వెలడించారు కమ్యూనిస్టుపార్టీ సమావేశంలోని వివరాలను వెల్లడించడం ఇదే ప్రథమం.

"పార్టీవ్యతిరేక వరం"లోని ఇతరులు మాదిరిగా కాక, బుల్గానిన్ ఇంకా కేంద్రసంఘ సభ్యుడుగా ఉన్నాడని ఈ నివేదిక వల్ల వెల్లడి అయింది. ఈయనతో పాటు మాజీ ప్రధాని మాలెంకోవ్ మాజీ విదేశాంగమంత్రులు మాలటోవ్ షెపిలోవ్, మాజీ ఉపప్రధాని కగనోవిచ్ ఉన్నారు. వీరి నందరినీ చిన్న ఉద్యోగాలలో నియమించారు.

ఈ నెల 27 వ జరిగే కమ్యూనిస్టుపార్టి 21-వ సమావేశంలో తిరిగి "పార్టీ వ్యతిరేక వరం"పై చర్చ జరుగుతుందని యీ నివేదిక సూచిస్తోంది

బుల్గానిన్ తప్పును ఒప్పుకున్న అనంతరం, ఆయన ప్రకటనను తొమ్మిదిమంది కేంద్ర సంఘ సభ్యులు విమర్శించినట్లు ఈ నివేదిక తెలుపుతోంది బుల్గానిన్ తన తప్పును పూర్తిగా ఒప్పుకోలేదని వీరు అన్నారు.

బుల్గానిన్‌ను దేశద్రోహి అనీ, విద్రోహిఅని సమయాన్నిబట్టి రంగులు మార్చేవాడనీ విమర్శించారు.

ఈ పరిస్థితినిబట్టిచూస్తే, బుల్గానిన్ తనపార్టీ వ్యతిరేక చర్యలను గురించి చురోమూగు తిప్పు ఒప్పుకుంటూ, వివరంగా ఒకప్రకటన చేయవలసి ఉంటుందని కనిపిస్తోంది.

మంత్రుల వాక్స్వాతంత్ర్యాన్ని అరికట్టే అధికారం

ముఖ్యమంత్రులకు వుందా?

నాగపూర్‌లో చర్చకువస్తున్న ఒక ముఖ్య సమస్య

అభయంకర్ నగర్, జనవరి 6: ఏరాష్ట్రంలోనైనానరే ముఖ్యమంత్రి, తక్కిన మంత్రులకు వాక్స్వాతంత్ర్యం లేకుండా చెయ్యవచ్చా? పార్టీనిగురించి, పార్టీ వ్యవస్థలు గురించి ఈమంత్రులు స్వతంత్రంగా తమభావాలను చెప్పకోడానికి వీలు వుందా? లేదా?—అన్న ప్రధాన సమస్య ఒకటి నాగపూర్ కాంగ్రెస్‌లో చర్చకు రాబోతోంది.

అయితే దీన్నిగురించి కాంగ్రెస్ కార్యదర్శులు తమ వివేదికలో ముఖ్యమంత్రి అధికారాన్ని అంగీకరించి తక్కిన మంత్రులు స్వతంత్రంగా వ్యవహరించడానికి వీల్లేదన్న అర్థం వచ్చే విధంగా, ఈ సమస్యను తేల్చి, నాగపూర్‌లో కాంగ్రెస్ ముందు చర్చకు పెడుతున్నారు

వీరి నివేదికలో "మురాతిగాదాలు" అన్నీ పరిశీలన క్రింద ఈ విషయం చర్చించబడింది. ఇంగులో వివిధ రాష్ట్రాలలోను వున్న కాంగ్రెస్ శాసనసభా పక్షాలతో తిగాదాలను గూర్చి వీరు చర్చించారు ఇటువంటి తిగాదాలు మైసూరు, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ లలో చెలరేగాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ లో చాలాగొలగూడా అయింది అక్కడ దేవసమస్యఉదయించి ఆచార్య జుగల్ కిషోర్ మంత్రిపదవికి రాజీనామా గూడా ఇచ్చారు. ఆచార్య జుగల్ కిషోర్, మంత్రులకు పార్టీ వ్యవస్థ వ్యవహారాలను గూర్చి మాట్లాడే స్వతంత్రం వుండాలన్నారు. ఈ వాదాన్ని ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ ఆమోదించలేదు ఇప్పుడు ఈ నివేదికలో కాంగ్రెస్ కార్యదర్శులు డా॥ సంపూర్ణానంద్ వాదాన్ని ఆమోదించి. కాంగ్రెస్ సభ్యులు గూడా దాన్ని ఆమోదించాలని సిఫార్సు చేశారు

[అయితే యు. పి. నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ తగాదాను గురించి మొత్తం రాష్ట్ర అధికార తీర్మానాలను ఈ కాంగ్రెస్‌లో ప్రతివాదిస్తున్నారు. ఒక వేళ ఈ తమ తీర్మానాలు ఓడిపోయినా, ఎంతమంది కాంగ్రెస్ ప్రతినిధులు ఈ స్వాతంత్ర్యిరాహిత్యాన్ని ఆమోదిస్తున్నది, ఎంతమంది ఆమోదించలేకపోతున్నది తెలుసుందని ప్రతిపాదకులు భావిస్తున్నారు.]

కాంగ్రెసు వ్యవస్థమార్పు, ప్రభుత్వాల మధ్య పరిణామ సంబంధాలు ఏర్పాటుకావలసివున్న అవసరాన్ని గూర్చి గూడా కాంగ్రెసు కార్యదర్శులు తమ నివేదికలో ప్రసంగించారు ఇందుకోసం కొన్ని రాష్ట్రాలలో ఉపసంఘాలు కొన్ని ఏర్పాటయినాయని అయితే యీ పని ఇంకాబాగా జరగవలసి వున్నదని వీరు భావిస్తున్నారు

ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి కారణం

ఈమధ్య జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోవడానికి కారణాలను వివరిస్తూ, ఆయా కాంగ్రెస్ సంఘాలు తగినంత ప్రచారం సాగించలేక పోవడం వల్లనే యీ ఆపజయాలు సంభవించాయని ఈనివేదికలో ఈ కార్యదర్శులు తేల్చారు. రాష్ట్ర సభలో 68 భూమీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెసుకు 51 స్థానాలు మాత్రమే వచ్చాయి. లోక్ సభకు జరిగిన వాలుగు ఉపఎన్నికలలోను కాంగ్రెస్ రెండు చోట దెబ్బతింది రాష్ట్రశాసనసభలకు 1958 లో జరిగిన 41 ఉప-ఎన్నికలలోను 28 ఎన్నికలలో మాత్రం కాంగ్రెస్ గెలిచింది క్రిందటి జనరల్ ఎన్నికలతర్వాత 60 ఉపఎన్నికలుజరిగాయి ఇందులో 30 ఉపఎన్నికలలో కాంగ్రెస్ గెలిచింది. జనరల్ ఎన్నికల ఫలితాలను బట్టి వీరు ఈ 60 చోట్ల 31 స్థానాలు గెల్చుకుని వున్నారు. ఇప్పుడు ఈ ఉపఎన్నికలలో 1 స్థానాన్ని కోల్పోయారు.

లోక్ సభకు జరిగిన ఉపఎన్నికలలో పడిన ఓట్లనుబట్టి, జనరల్ ఎన్నికలలో కన్నా, ఈ ఉప ఎన్నికలలో తక్కువ ఓటు కాంగ్రెసుకు పోలు అయినాయి జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకు 60.6% ఓట్లు వచ్చాయి. ఈ ఉపఎన్నికలలో 48 2% ఓట్లుమాత్రంవచ్చాయి

రాష్ట్ర శాసన సభలకు జరిగిన ఉపఎన్నికలలో మాత్రం కాంగ్రెసు ఓట్లు అధికమైనాయి. జనరల్ ఎన్నికలలో వీరికి 45% ఓట్లు రాగా ఉపఎన్నికలలో 46 4% ఓటు పడ్డాయి

మండల సంఘాలు

1958 లో మండల కాంగ్రెసు సంఘాల నిర్మాణంవల కాంగ్రెసు ప్రతిపక్షం ఎక్కువైందని, పార్టీకి కొయకల్పచికిత్స చేయడంలోను, జాతి నిర్మాణ కార్యాలకు ప్రజా సహకారాన్ని సాధించడంలోను ఈ మండల సంఘాలు బాగా ఉపయోగపడుతున్నాయని, కాంగ్రెసు కార్యదర్శులు తమ నివేదికలో పేర్కొంటం జరిగింది. రాష్ట్రశాసనసభలకు 1958 లో జరిగిన 41 ఉప-ఎన్నికలలోను 28 ఎన్నికలలో మాత్రం కాంగ్రెస్ గెలిచింది క్రిందటి జనరల్ ఎన్నికలతర్వాత 60 ఉపఎన్నికలుజరిగాయి ఇందులో 30 ఉపఎన్నికలలో కాంగ్రెస్ గెలిచింది.

శాసననిర్మాణాధికారం

ప్రభుత్వానికి అప్పగించడం వాంఛనీయమా? ఢిల్లీసభ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 6: పార్లమెంటు శాసననిర్మాణాధికారాన్ని ప్రభుత్వానికి (ఎగిక్యూటివ్) అప్పగించడం వాంఛనీయం అవునా? కాదా? కార్యనిర్వహణ వ్యవస్థచేసే తప్పులకు ప్రభుత్వంపై చర్య తీసుకోవటంలో, ఒక వ్యక్తికి ఏవిధమైన పాలనోపాయాలను ఏర్పాటు చేయాలి? పరిపాలక వ్యవస్థలు ట్రిబ్యునల్స్‌కు ఇవ్వవలసిన చిరమాధికారం అవశ్యకతి, చట్టపరిపాలన క్రింద న్యాయనిర్వహణ వ్యవస్థ పాత్రి—ఈ మొదలైన అంశాలను గురించి ప్రపంచ న్యాయాధిపతుల సమావేశానికి చెందిన వాలుగు సంఘాలవారు నేడు చర్చలు జరిపారు.

శాసన నిర్మాణాధికారాన్ని పరాధీనం చేయటం చట్టపరిపాలన ప్రధాన సిద్ధాంతాలకు విరుద్ధంగా అనుగుణంకాగలిగేది, కార్యనిర్వహణ వ్యవస్థ చట్టపరిపాలనకు సంబంధించిన సంఘం నేడు చర్చించిందని, యీ సమావేశ ప్రతినిధి ఒకరు చెప్పారు. ప్రధాన మార్పుల విషయంలో యీ అధికారాన్ని పరాయత్తం చేయటాన్ని నిషేధించటం అవసరం కావచ్చునని చాలా మంది వక్తలు అభిప్రాయ పడుతున్నారు. న్యాయ నిర్వహణ వ్యవస్థ కార్యనిర్వహణ వ్యవస్థను కేవలం నిర్బంధించినంతే మాత్రం చెప్పినయోజనం లేదనీ, ప్రభుత్వం ఒకతప్పుపని చేసినప్పుడు, ఫలితంగా, వ్యక్తులను అనుభవింపవలసి వచ్చే వ్యక్తి అయినప్పటికి న్యాయస్థానాల్లో చర్య తీసుకోటానికి తగు సాధనోపాయం కలిగి ఉండాలని కూడా యీ సంఘం వారు అంగీకరించారు.

పరిపాలక వ్యవస్థలు ట్రిబ్యునల్స్ పై ఆదుపు పెట్టే విషయంలో యీ వ్యవస్థలు ఆధునిక జీవితానికి అవసరమనియిని న్యాయస్థానాల చామాధికారం నికి లోబడి ఉండాలనీ యీ సంఘం ఒప్పుకొన్నది

మానవుని పరమ ధర్మాదులను కాపాడటానికి తగు పరిస్థితులు కల్పించటం శాసనసభ విధాయక ధర్మమని పేర్కొంటూ కేవలం ఆతని పౌర, రాజకీయ స్వేచ్ఛలను గుర్తించటం మాత్రమే కాకుండా అతని వ్యక్తిత్వాన్ని క్రమక్రమంగా పెంపొందించటానికి అవసరమైన సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, విద్యా పరిస్థితులను సుస్థిరం చేయాలని, శాసనసభ, చట్టపరిపాలనకు సంబంధించిన సంఘం స్పష్టంచేసింది

మూక ఉమ్మడిగా జరిగిన నేరానికి, న్యాయశాస్త్రంలో అసలు శిక్ష వేయవచ్చునా? లేదా? అనే అంశాన్ని క్రిమినల్ విధానము, చట్టపరిపాలనపై ఏర్పాటైన సంఘం చర్చించింది మామూలు పరిస్థితులలో పాశవికశిక్షలు వేయరాదని యీ సంఘంలో చాలా మంది వ్యక్తంచేశారు. అత్యవసర పరిస్థితులలో దీనిని అనుమతించే విషయమై పలువురు పలురకాల అభిప్రాయాలను వెల్లడించారు.

రవాణా సమస్యల పరిశీలనకు అఖిలభారతమండలి ఏర్పాటు

రహదారుల కాంగ్రెసు 23 వ మహాసభలో అధ్యక్షుని సూచన

హైదరాబాదు, జనవరి 7: ఎప్పటికప్పుడు రవాణా సమస్యలను పరిశీలించేందుకు, అన్నిరకాల రవాణారహదారులకు వర్తింపజేసేందుకు అనుగుణంగా జాతీయవిధానాన్ని అభివృద్ధిపరచి, అమలుజరిపేందుకు అఖిలభారత రవాణా మండలిని ఏర్పాటుచెయ్యడం అవసరమని బొంబాయిరాష్ట్ర రహదారుల మాజీ చీఫ్ఇంజనీర్ శ్రీ ఆర్. మెన్కరెన్‌హాస్ ఈవేళ ఇక్కడ ప్రారంభమైన భారత రహదారులకాంగ్రెస్ 23 వ మహాసభకు అధ్యక్షతవహిస్తూ సూచించారు.

మహాసభను ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభించారు ఆయన తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు: "భారతదేశం, గ్రామాలు అధికంగా ఉన్న దేశం. దేశజనాభాలో 86 % మంది గ్రామాలలో నివసిస్తున్నారు. మన ఆరికవిధానం నగరవాసుల అవసరాలను తీర్చడానికేకాక, పల్లెప్రజల అవసరాలనుకూడా తీర్చుంగుకు వినియోగపడాలంటే, రోడ్డునిర్మాణం నిర్వహణసానిక పంథల అంగుబాటులో ఉండటం అవసరం. గ్రామీణులు ఈనాడు పనూభివృద్ధి కార్యక్రమాల క్రింద అవసరమైన వసులు సరఫరా చేసి, క్రమదానంచేసి నీళ్లమైన రహదారులు నిర్మించుకుంటున్నారు. ఇలాంటిసందర్భంలో వారి అవసరాలను తీర్చడానికి యత్నించడం మరింత ముఖ్యం."

"వివిధ గ్రామాలను కలిపేందుకు రహదారుల పథకాలను తయారుచేసే టప్పుడు గ్రామీణ ఆరికవ్యవస్థలో ఎక్కువభాగం ఇంకా ప్రముఖమైన పాత్రను నిర్వహించవలసిన విషయాన్ని గుర్తించుకోవాలి. రహదారుల కాంగ్రెసు ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలించాలని ఆశిస్తున్నాను."

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెటులో రహదారులకోసం మురిగి పోకుండా ఉండేవిధులు ఏర్పాటు చెయ్యాలని. దేశంలో రహదారుల అభివృద్ధి కార్యక్రమాల వన్నింటినీ సమన్వయ పరిచేందుకు స్వతంత్రమైన రహదారుల మండలిని నెలకొల్పాలనీ భారత రహదారుల కాంగ్రెసు నిరంతరం కోరుతూ ఉంది. ఈ సూచనలను కేంద్రప్రభుత్వం సానుభూతితో పరిశీలించవలగు. 1700 మందికి పైగా ఇంజనీరు సభ్యులుగాగల రహదారుల కాంగ్రెసు, ఇంకా ఎక్కువగా బలపడి, ఉపయోగకరమైన కృషిని జరపగలదని ఆశిస్తున్నాను"

"భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో రవాణా సదుపాయాలు చాలా హీనంగా ఉన్నాయి. పాశ్చాత్యదేశాలలో చదరపుమైలు ఒకటింటికి గల రహదారుల సదుపాయాలను, ఈ రాష్ట్రంలో వున్న సదుపాయాలతో పోల్చి చూసినట్లయితే యీ విషయం బాగా స్పష్టమవుతుంది. దేశ ఆరికాభివృద్ధికి రిహదారులకున్న ప్రాముఖ్యాన్ని వివరించి చెప్ప నవసరంలేదు ముఖ్యంగా మన దేశంవంటి వ్యవసాయ దేశాలలో రహదారులు అధికంగా ఉన్నట్లయితే గ్రామాలలో ఉత్పత్తిఅయ్యే సరుకును తరలించడానికి వీలుకలుగుతుంది. లోగడ ఈ దేశంలో రహదారులను నిర్మించినప్పుడు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకున్నారేగాని, గ్రామస్థుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకోలేదు. అంగువల, ఇప్పుడు మనం జాతీయసంపదను ఆవసరాలనుబట్టి పథకవిధానంలో వినియోగించుకొని, గరిష్ట ప్రయోజనాలను పొందాలి. మారుమూలలలో ఉన్న గ్రామాలకుకూడా సదుపాయం లభించేవిధంగా రహదారుల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుకోవాలి. పంచవర్ష ప్రణాళికలను అమలుచేయడంవల్ల వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో కలుగుతున్న అభివృద్ధిని కూడా ఈసందర్భంలో దృష్టిలో ఉంచుకోవడం అవసరం."

"దేశవ్యాపంగా రహదారులను అభివృద్ధి పరచడానికి, దేశంలోని ఇంజనీర్లు అందరి అనుభవాలను సమీకరించుకోవటం ముఖ్యం. రహదారుల ప్రమాణాలను అభివృద్ధి పరచేందుకు, చౌకగా, ఎక్కువకాలం ఉండేటట్లు రహదారులు నిర్మించేందుకు తగు పద్ధతులను కనుగొనేందుకు వీరు కృషి చెయ్యాలి. మనకుకొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఆర్థికపరతిను ఎదుర్కొనగలిగేందుకు పాదుపు చేయడం అవసరం."

సభాధ్యక్షుడు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు: "రవాణా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు అఖిలభారత రవాణామండలిని ఏర్పాటు చెయ

మూడవప్రణాళికలోకూడా భారీపరిశ్రమలకుప్రాధాన్యం

తప్పనిసరి అని అధికారులభావం: డిసెంబరుకల్లా చిత్తుప్రతి తయారు

న్యూఢిల్లీ, జనవరి 5: పారిశ్రామికీకరణకు కావలసిన భారీయంత్రాలలో చాలాభాగం, దేశంలోనే తయారు చేయవలసి ఉన్నట్లయితే, భారీపరిశ్రమలకు, రెండవ ప్రణాళికలోకంటె గూడా, మూడవ ప్రణాళికలో యింకా ఎక్కువ ప్రాధాన్యం యివ్వవలసిఉంటుందని, అధికారులు భావిస్తున్నారు.

మూడో ప్రణాళిక రచనకు అప్పుడే కొన్ని వరాలను ఏర్పాటుచేశారు. ఈ ప్రణాళిక చిత్తుప్రతి యీ సంవత్సరాంతానికి సిద్ధం అవుతుందని అనుకొంటున్నారు.

భారతదేశం స్వయంగా పారిశ్రామికం కావాలంటే, మూడవ ప్రణాళికలోగూడా భారీ పరిశ్రమలకు పెద్ద మొత్తాన్ని విధిగా ఖర్చుపెట్టవలసి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడుగనుక యీ భారీపరిశ్రమలపై పెట్టుబడి పెటకపోతే, ఉక్కు, తదితర ప్రధాన వస్తువులకు, యిప్పటికంటె రేపు ముందు యింకా ఎక్కువగా విదేశాలపై ఆధారపడవలసి వస్తుందని దీనివల్ల, విదేశద్రవ్యం యింకా ఎక్కువ వ్యయం అవుతుందనీ యీ అధికారులు వివరిస్తున్నారు.

"గత కొద్ది సంవత్సరాలలో భారతదేశంయొక్క సైరంధ్ర నిలవలు బాగా పడిపోవటానికి, యీ భారీయంత్రాల దిగుమతులే ప్రధాన కారణము. ప్రస్తుతం ఏడాదికి రు 125 కోట్ల విలువగల భారీయంత్రాలను భారతదేశం దిగుమతిచేసుకొంటున్నది. మూడవ ప్రణాళిక ప్రారంభమయ్యే నాటికి యీ దిగుమతులు రు 200 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. దేశంలో గనుక ఒక భారీయంత్ర పరిశ్రమాణకర్మాగారాన్ని, భారీ రేకులు, తదితర సామగ్రుల కర్మాగారాన్ని, భారీపోత కొలిమి యంత్రాగారాన్ని, కలకొల్పే పక్షంలో యీ విదేశీ ద్రవ్యపు ఖర్చును చాలావరకు తగ్గించవచ్చు.

రష్యా, జెకోస్లావేకియాల సహాయం

ఈ కర్మాగారాల స్థాపనకు ప్రాథమిక సర్వేలను యిదివరకే తీసుకోవడం జరిగింది. వీటిలో కొన్నిటికి విదేశ సహాయంగూడా లభిస్తుంది. భారీ యంత్రపరిశ్రమాణకర్మాగారానికి రష్యా, భారీ కొలిమి కర్మాగారానికి జెకోస్లావేకియా సహాయం చేస్తామని వాగ్దానంచేసి ఉన్నాయి.

ఈ సహాయ విషయాలను ఖరారు చేసుకొని రావటంకోసం, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ వి. వాగరాజరావు త్వరలో మాస్కో, ప్రాగ్ నగరాలకు వెళుతున్నారు.

ఔషధ పరిశ్రమకు 8 కొట్ల రూబుళ్లు

వీరు మాస్కో వెళ్ళినప్పుడు, భారతదేశంలో ఔషధ పరిశ్రమను విస్తరణకు ముప్పైమన్నకి కోట్ల రూబుళ్ళ ఆర్థిక సహాయ విషయాలను గురించి సోవియట్ అధికారులతో చర్చలు జరుపుతారు. భారతదేశంలో అడవి పురుగులు, తదితర ద్రవ్యాల ఉత్పత్తి విషయమై, పశ్చిమ జర్మనీ, ఇంగ్లండ్‌లు యిచ్చే సహాయంపైగూడా వీరు బాన్, లండన్ నగరాల్లో చర్చలు జరుపుతారు.

ఈ భారీ యంత్రకర్మాగారాలకు సంబంధించిన ప్రాథమిక పనికి చర్యలు, కార్యక్రమాలు రెండవప్రణాళికాకాలంలోనే ప్రారంభ అవుతాయని, మూడవ ప్రణాళిక మధ్యకాలంలోనో, లేదా ఆఖరునో యివి ఉత్పత్తి ప్రారంభిస్తాయనీ అనుకొంటున్నారు.

భారీయంత్రనిర్మాణకర్మాగారము, భారీకొలిమి కర్మాగారము-యీ రెండు ప్రాజెక్టులకు 200 కోట రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. వీటి నిర్మాణం పూర్తి అయినప్పుడు, ఉక్కు కర్మాగారాలకు కావలసిన యంత్రాలు, యింకా సమస్త పరికరాలకు అవసరమయ్యే భారీయంత్రాలు బొగ్గు త్రవ్వకానికి కావలసిన భారీయంత్రాలు పామ్రాకి దేశంలోనే ఉత్పత్తి అవుతుంది.

ఉక్కుకు క్రమంగా పెరుగుతున్న గిరాకీని తీర్చటంతోపాటు, ఎగుమతి చేయటానికి వీలుగా, దేశంలో ఉక్కు ఉత్పత్తిని పెంపొందించవలసి ఉంది. రెండవ ప్రణాళిక ఆఖరుకు, దేశంలో దేశావసరాలకుపోగా, ఇంకా 150 వేల టన్నుల ఉక్కు అధికంగా ఉత్పత్తి అవుతుంది.

నాలుగవ ఉక్కు కర్మాగారం

ఉక్కు ఉత్పత్తిని యింకా విస్తరించేందుకు, మూడవ ప్రణాళికా కాలంలో నాలుగో కర్మాగారాన్ని నెలకొల్పటానికి తీసుకోవలసి ఉన్నట్టుంది. [illegible] ప్రణాళిక కాలంలో ప్రారంభించటం, మూడింటికీ, రు. 500 కోట్ల పైచిలుకు ఖర్చు అయింది.

భారతగ్రామంలో పాకీసేనల దౌర్జన్యం

రైతులచేత కొయించి పంటపనల దోపిడీ

కూచ్‌బీహార్, జనవరి 5: పాకిస్తాన్ సాయుధబలాలు ఈ ప్రాంతంలో వున్న సాహెబ్‌గంజ్ అనే భారతీయ ప్రాంతంలో ప్రవేశించి, రైతులకోసుకు పెట్టుకున్న ధాన్యపు పనలను ఎత్తుకుపోయి, అక్రమంగా ప్రవరించినట్లు వారిను వరాలవారు తెలియజేస్తున్నారు.

కొన్నిరోజుల క్రితం భురంగమారి తాణాలోనుంచి ఒకపోలీసు, పధార్ దూబీ డిఫేదారు (ఈ రెండూ తూర్పు పాకిస్తాన్‌లోని) సాహెబ్‌గంజ్‌కి వచ్చి, అగ్రామం వచ్చి, పాకిస్తాన్ పరిపాలనకు దగరగా భూములు వున్నవారిపేరు వ్రాసుకుపోయారని, ఆతర్వాత వారిని బలవంతం చేసి పంటలు కోయించారని తెలుస్తోంది. వీరు ఈపని చేయించగానే, పాకిస్తాన్ సాయుధబలం వారు వచ్చి, ఆ కోసిన పంటను, ఆపరం గానే, పనలతో సహా ఎత్తుకుపోయారు.

అంతేగాక ఈ గ్రామస్తులను బెదరించి, పాకిస్తాన్ అధికారులు, వారి చేతే, తమదేశంలోవున్న రంగపూర్ తాణాదాకా ఈ గ్రామంనుంచి రోడు గూడా వేయించారు. ఇప్పుడు ఈ లూటీచేసిన ధాన్యాన్ని ఈ రోడుమీదుగానే తమ ప్రాంతానికి పాకిస్తానీలు చేరవేసుకుంటున్నారు.

సాహెబ్‌గంజ్ గ్రామం, కూచ్‌బీహార్‌లో వున్న దిన్‌హాటా తాణాలో వుంది. అయితే దినిమటూ పాకిస్తాన్ గ్రామాలు వున్నాయి. వీటిమధ్య ఇదొ దీవిలాగా వుంది. ఇప్పుడు పాకిస్తానీలు ఈపని చేసినతర్వాతే కూచ్‌బీహార్ డిప్యూటీ కమిషనర్, పాకిస్తాన్‌లోని పనుహోదాగల ఉద్యోగికి తమ అధిక్షేపణం తెలియజేశారు.

పాక్‌లో కాందిశీకులకు పునరావాసం

జనరల్ ఆయూబ్‌ఖాన్ ఆర్డినెన్సు

కరాచీ, జనవరి 5: జేశ్ విధిజప్తు సమయం అప్పుడు కాందిశీకులై వచ్చిన వారికి పునరావాస సౌకర్యాలు కల్పిస్తామని, పాక్ పునరావాస మంత్రి జనరల్ ఆయూబ్‌ఖాన్ హామీ ఇచ్చారు అనుమానాన్ని అనుసరించి ఈ ప్రకటనజరిగింది.

ఈ ఆర్డినెన్సును అనుసరించి ముందు దరఖాస్తులు పెట్టుకున్నవారికి కాందిశీకుల ఆస్తులను పంచిఇస్తారు. ఆ పంచగా మిగిలినదాన్ని దరఖాస్తులు పెట్టుకొని వారికి ఇస్తారు. అప్పుడూ ఇంకా ఆ సమస్యలుతుంది. దాన్ని వేలం వేస్తారు. ఆ వేలంలో ఆ తొలగవచ్చు; ఆ స్థితి కొనుక్కోవచ్చు.

పాకిస్తాన్‌లో పిమాన బల ఉద్యోగి కళాశాల

కరాచీ, జనవరి 5: పాకిస్తాన్ విమాన బలోద్యోగి కళాశాలకు అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మాటాడుతూ ఆయన ఈలా అన్నారు: పాకిస్తాన్‌కు సంబంధించి సుశిక్షితులైన ఉద్యోగులు కావాలి. ముఖ్యంగా విమానబలంలో వీరి అవసరం ఎక్కువగా వుంది. సైన్యంలో మూడు విభాగాల మధ్య సన్నిహితమైన సహకారం పెంపొందాలి. ఈ ప్రాంతంలో శాంతి పరిరక్షణలో పాకిస్తాన్ బలాలు బాగా పనిచేయవలసిన బాధ్యతి వుంది.

నిజామాబాదులో సర్కారు ఖస్సులు

హైదరాబాదు, జనవరి 7: నిజామాబాదు జిల్లాలోని 6 మార్కాలలో తమ ఖస్సులు నడపటానికి ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. ఈ మార్గాలలో ఇప్పటి వరకూ ప్రయివేటు ఖస్సులు [illegible]

ఇరాక్‌లో భారతరాయబారి శ్రీ వి. యస్. చోప్రా ఇటవల ఇరాక్ ప్రధాని బ్రిగేడియర్ అబుల్ కరీంకాసింను కలుసుకొన్న సందర్భం.

ఆంధ్రలో పర్యటిస్తున్న హిందీ కవి శ్రీ ఉపేంద్రనాథ్ అశ్క్‌కు తెనాలి హిందీ ప్రేమోపాసకులు గత నెల 30 వ పొగడ్తలు మిచ్చింది. ప్రచారకర్తకు విద్యార్థులతో కలిసి తీసినప్పటి ఛాయాచిత్రం. కుర్చీలలోనివారు ఎడమనుంచి: వి. సుభ్రబాబేరి, బోయపాటి బాగేశ్వరరావు (ప్రిన్సిపాల్), జి. నాగేశ్వరరావు, ఆలపాటి వెంకట్రామయ్య, ఉపేంద్రనాథ్ అశ్క్, ఇ. పాండురంగారావు, దుర్గానంద్, శోభనాచార్యులు, రంగారావుగారలు.

కనీస ఐహికసుఖాలు కల్పించినప్పుడే

రాజ్యాంగధర్మం చెల్లుబాటు

ఢిల్లీసభలో చర్చలు: ధర్మనిరూపణ ప్రయత్నం

న్యూఢిల్లీ, జనవరి 5: రాజ్యాంగ ధర్మాన్ని కాపాడాన్ని గురించి ఇక్కడ సమావేశం అవుతున్న అంతర్జాతీయ ధర్మశాస్త్రవేత్తల మహాసభవారు ఒక ప్రకటనను తయారుచేసి ప్రకటిస్తారని తెలుస్తోంది. దీన్ని "ఢిల్లీ ప్రకటన" అంటారుట. ఐదురోజులపాటు చర్చలు సాగించి అప్పుడు ఈ ప్రకటనను విడుదల చేస్తారు.

రాజ్యాంగ ధర్మానుకూలపరం అంటే ఏమిటో ఈ ప్రకటనలో వీరు నిర్వచిస్తారు. ఈ అనుకూలపరంలో కాపరి పభలు, న్యాయవాదులు ప్రభుత్వ యంత్రము, న్యాయస్థానాలు మొదలైన సంస్థలయొక్క సంబంధాలు ఏమిటో కూడా వీరు ఇందులో వివరిస్తారు అని ఈ మహాసభ అధికారులలో ఒకరు తెలియజేస్తున్నారు.

ప్రపంచంలో దాదాపు 50 దేశాల నుంచి ప్రఖ్యాతులైన న్యాయశాస్త్రజ్ఞులు, ధర్మశాస్త్రవేత్తలు ఈ సభలకు హాజరౌతున్నారు. ఇవ్వాళే ఉదయం సర్వసభ్య సమావేశం అనంతరం ఈ అందరు న్యాయవాదులు సంఘాలుగా విడిపడి, రాజ్యాంగ ధర్మానుకూలపరాన్ని గురించి 2 సంవత్సరాలు కష్టపడి అంతర్జాతీయ ధర్మశాస్త్రవేత్తలు తయారుచేసిన పత్రాన్ని గూర్చి చర్చలు మొదలు పెట్టారు.

ఈ పత్రాన్ని శ్రీ జార్జ్‌వన్ ఎస్. మర్ఫీ అనే ఆయన ఈ సభలో ప్రతిపాదించారు. ఈయన పూర్వం అంతర్జాతీయ ధర్మశాస్త్రసంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసినవారు. పత్రంలో ప్రధానాంశం ఇది: వ్యక్తియొక్క ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని, రాజకీయ స్వతంత్రతను సిద్ధాంతరీత్యా గుర్తించి పంతిమాత్రంచేత కలేలాభం ఏమీ లేదు. మానవీయమైన వ్యక్తిత్వం పరిగా పెంపొందాలంటే, కనీస ప్రమాణంలో మానవులకు విద్య, ఆర్థిక భద్రతలను కూడా సమకూర్చాలి. రాజ్యాంగ ధర్మానుకూలపరం మానవీయ వ్యక్తిత్వాన్ని మంగదచేయడం మీదనే ఆధారపడి వుంది. అందువల్ల మానవులకు కనిష్టంగానే విహికసుఖ ప్రమాణాలు లభ్యం అయ్యేటట్లు చూడటం ఈ అనుకూలపరం యొక్క ధర్మం అవుతోంది. ఈ ప్రమాణాలను పాటించడానికి ఫలానా రూపాలను మాత్రమే అనుసరించాలని చెప్పడం సర్వదా సాధ్యం కాదు. కాని ఆ ప్రమాణాలు లేకపోతే మాత్రం రాజ్యాంగ ధర్మానుకూలపరం, రాజ్యాంగ ధర్మానుకూలపరమే కాకుండా పోతుంది.

పారిస్ తీ మహాసభవారు జారీచేయనున్న ప్రకటనకూర్చి ముగ్గురు ధర్మశాస్త్రవేత్తలు. శ్రీ విలియమ్ జోసీ (ఈయన ఈ మహాసభకు అధ్యక్షులు), డా॥ జీన్‌లాపీన్ (అంతర్జాతీయ ధర్మశాస్త్రవేత్తల సంఘం ప్రధాన కార్యదర్శి), శ్రీ జాన్‌మన్ మార్షల్-పత్రికా విలేఖరులతో మాటాడుతూ, రాజ్యాంగ ధర్మాను కూలపరాన్ని గురించిన కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రకటన పథను ప్రయత్నం కొనసాగుతుందని తెలియజేశారు.

తాలూకాఫీసు గుమస్తా బర్తరఫ్

హైదరాబాద్, జన 7: వెంకటగిరి తాలూకాఫీసులో లోయర్ డివిజన్ గుమాస్తాగా అయిన శ్రీ ఎం. వాసుదేవ రెడ్డిని వెంటనే ఉద్యోగంలోనుంచి తీసివేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు

ప్రధానమంత్రి ఓపీనియం

నాగపూర్, జనవరి 6: ఒకవిధమైన పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగుల జీతాలలో తేడా వుండరాదనే సిద్ధాంతంలో తమకు నమ్మకంవుందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఇప్పుడుంటున్న తేడాలను వెంటనే తొలగించడం కుదరదని వారన్నారు. ఒకే పనికి ఒకేతీరు ఇచ్చేరోజు రాగలదని శ్రీ నెహ్రూ సూచించారు. క్రిందితరగతి ప్రభుత్వోద్యోగుల అఖిలభారత మహాసభలో మాటాడుతూ ప్రధాన మంత్రిపైఅభిప్రాయాలనువెల్లడించారు

గాలిగుమ్మటంలో అట్లాంటిక్ జయించిన సాహసులు

బార్బొడాస్‌లో క్షేమంగా అవతరణ

బ్రిడ్జిటౌన్ (బార్బడోస్), జనవరి 5: "ఇయు ప్రపంచం" అనే గాలిగుమ్మటంలో ప్రయాణం చేస్తున్న ఐదుగురు మనుష్యులు నేడు బార్బడోస్‌లో దిగారు. వీరు ఆరోగ్యంగాను, నిరాటంకంగాను వున్నారు.

ఈనెలలో 24 రోజులపాటు ఈ గాలిగుమ్మటంలో అట్లాంటిక్‌ను దాటి, తరించి వచ్చారు. వీరిలో ముగురు పురుషులు, నాలుగోవనిత స్త్రీ.

కానరీద్వీపం నుంచి గాలిగుమ్మటంలో బయలుదేరారు. 1800 మైళ్లు అలా ప్రయాణం చేసి, తర్వాత ఆ గాలిగుమ్మటాన్ని చించి, ఒక విధమైన పడవగా (కానోలా) దాన్ని ఏర్పాటు చేసుకొని, 1200 మైళ్ళు సముద్రంలో ప్రయాణం చేసి, నేడు ఇక్కడికి చేరుకున్నారు.



గుంటూరులో "కాలేజి ఆఫ్ ఇంజనీరింగు" ప్రారంభోత్సవం సందర్భంలో ప్రిన్సిపాలు శ్రీ టి. సూర్యనారాయణరావు నివేదిక చదివారు. మంత్రి శ్రీ జె. వి. నరసింహరావు మధ్యలో కూర్చున్నారు. శ్రీ డి. హనుమంతరావు, శ్రీ యస్. వి. యల్. నరసింహారావు ఇరువైపులా ఉన్నారు.

తెనాలి కన్యకాపరమేశ్వరి [illegible] శ్రీమద్ వాల్మీకి రామాయణం గురించి శ్రీ గోవిందులూరి రామకృష్ణ ఉపన్యాసాలిస్తున్నారు. వారిని శ్రీ మూల్పూరు సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత తనకు పరిచయం చేశారు.

విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ప్రవేశానికి గరిష్ఠ పరిమితి

విద్యాప్రమాణాల అభివృద్ధికి కేంద్ర విద్యాశాఖ ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 5: విద్యాప్రమాణాలు వృద్ధిచెందేటట్లు, విశ్వవిద్యాలయాలకు వచ్చేవిద్యార్థులసంఖ్యను పరిమితం చేయాలన్న ప్రతిపాదనను, కేంద్రవిద్యామండలి 26వ సమావేశం పరిశీలిస్తుంది. ఈ సమావేశం, వైశాఖం మద్రాస్‌లో జరుగుతుంది.

ఈ విధంగా విశ్వవిద్యాలయప్రవేశాలను తగ్గించడం వల్ల, ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్యవ్యక్తిగతపరిచయము పెంపొందుతుందని గూడా భావిస్తున్నారు.

మండలి పరిశీలనకోసం విద్యాశాఖ ఈ ప్రతిపాదనలను తయారుచేసింది.

అలహాబాద్, కాశీ విశ్వవిద్యాలయ విచారణ సంఘాలు, విశ్వవిద్యాలయ ఆర్థికసహాయసంఘం అధ్యక్షుడు చేసిన కొన్ని సూచనలనుగూడా యీ విజ్ఞప్తిలో ఉటంకించారు.

ఎలాంటి పరిస్థితులోగూడా విశ్వవిద్యాలయాల ప్రవేశానికి నిర్ణయించిన గరిష్ఠసంఖ్యను మించి విద్యార్థులను చేర్చుకోరాదని యీ సంఘాలు వ్యక్తం చేసి వున్నవి.

ఈ గరిష్ఠ సంఖ్యను వాటిలోఅంశాల దృష్ట్యా నిర్ణయించాలని, అలహాబాద్ విశ్వవిద్యాలయం విచారణసంఘం 1958 లో సిఫార్సు చేసింది.

ఇది: 1. విశ్వవిద్యాలయంలో లభించే వసతిసౌకర్యము ఉపకరణాలు.

2. విద్యార్థుల సంఖ్య చాలావిస్తారముగా ఉన్నటయితే, పరిపాలనవ్యవస్థ ఉపాధ్యక్షుడుపై హించవలసివచ్చే భారము.

3. ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య వ్యక్తిగతపరిచయము పన్నగిలే ప్రమాదము. 4. బోధించే విద్య ఉద్యోగోపయుక్తమైనది అయినట్లయితే, విరుద్యోగ సమస్య తేలదు.

కాశీవిశ్వవిద్యాలయ సంఘంగూడా, ఈ సిఫార్సులను లేమోదించి, విశ్వవిద్యాలయ ప్రవేశానికి వచ్చే విద్యార్థులగరిష్ఠ సంఖ్యను నిర్ణయించాలన్న విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంఘ అధ్యక్షుని సూచనను పూర్తిగా అంగీకరించింది.

పెద్దలకు అంశాలు అనుకూలించే పరకు, ఈ సంఖ్యను క్రమంగా తగ్గించుకొంటూ రావాలనికూడా వీరు సూచించి ఉన్నారు.

స్థానాల కేటాయింపు పోయినా ప్రత్యేక సౌకర్యాలు

దాతారి హామీ

విజయవాడ, జనవరి 5: కేంద్ర రాష్ట్ర శాసన సభలలో హరిజనులకు స్థానాల కేటాయింపు పోయిన వారికి ప్రత్యేక సౌకర్యాలు, కనిపించే వుంటాయని, కేంద్ర హోంశాఖ ఉపమంత్రి శ్రీ బి. యస్. దాతార్ నిన్న ఒక సభలో చెప్పారు.

శ్రీ అంజనీదేవి ఆది ఆంధ్ర (హరిజన) బాలికా వసతి గృహం నిన్న సందర్శించారు. శ్రీ కూర్మయ్య దంపతులు స్వాగతమిచ్చారు. బి. అప్పన్న స్మారక హరిజన మాధ్యమిక పాఠశాల విద్యార్థుల, వసతిగృహ శాల బాలికల, సమావేశం జరిగింది. శ్రీ చల్లపల్లి రాజా అధ్యక్షతన జరిగింది. శ్రీ ఈటూరి నరసింహారావు అస్పృశ్యతా నివారణ కార్యక్రమం వివరించారు. హరిజనులకు రిజర్వేషన్ పొడిగించాలని కోరారు. శ్రీ వరదేంద్ర వెంకట సుబ్బయ్య నివేదిక చదివారు. శ్రీ దాతార్ ప్రసంగిస్తూ శ్రీ కూర్మయ్య దంపతులను, శ్రీ నరసింహారావును, ప్రశంసించారు. హరిజనులకు ప్రత్యేకంగా పాఠశాలలు, వసతి గృహాలు కంటె సమిష్టిగానే స్థాపించవలసి వుంచిదని సూచించారు.

'నటన'కు ఉత్తమ రచన బహుమతి

అంతరకళాశాల నాటక పోటీలలో

బాపట్ల, జనవరి 5: యీ మధ్య ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన అంతర కళాశాల నాటక పోటీలలో శ్రీ కొర్రపాటి శ్రీరామమూర్తి వ్రాసిన "నటన"ను ఉత్తమ రచనగా నిర్ణయించి బహుమతి ఇచ్చారు. ఈ పోటీలో ఉత్తమ రచనకు బహుమతిని ఈ సంవత్సరమే ప్రవేశపెట్టారు. ఉత్తమ రచనకు రు. 116 ల బహుమానం ఏర్పాటు చేశారు.

ఈ పోటీలలో ఉత్తమ నటుడుగా శ్రీ గరిమెళ్ళ రామమూర్తి, ఉత్తమ నటిగా స్త్రీ వేషం ధరించిన శ్రీ నీలకంఠం ఎన్నికయ్యారు

వేపలోని ముఖ్య గుణములను కలిగిన టూత్ పేస్ట్ ఇదొక్కటే— పండ్లకు చిగుళ్ళకు అతి విలువైనది!

"నీమ్ విలువ"ఫోల్డర్. కోరిన వారికి పంపబడును.

ప్రఖ్యాత "మార్గోసోప్" తయారుచేయు "కలకత్తా కెమికల్" వారు తయారు చేసినది.

CF-4TL81-58

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

ఇండియన్‌బ్యాంక్ లిమిటెడ్,

(స్థాపితం: 1907)

ఇండియన్ బ్యాంకు బిల్డింగ్సు

నార్త్ బీచ్‌రోడ్. — మదరాసు-1.

23 స్థానిక ఆఫీసులు

దక్షిణ ఇండియా అంతటా బ్రాంచీలు నిండియున్నవి. బొంబాయి, పూనా, న్యూఢిల్లీ, కలకత్తా, కొలంబో, పినాంగ్, కౌలాలంపూరు, మలక్కా, సింగపూరులలో కూడా బ్రాంచీలు గలవు

అనుమతించిన మూల ధనం	...	రు. 1,00,00,000
జారీచేయబడి చందా వేసిన ధనం	...	రు. 72 00,000
చెల్లించిన ధనం	...	రు. 66,19,625
రిజర్వు నిధియు ఇతర నిధులు (పేరు ప్రీమియంతో చేరి)	...	రు. 91,61,888
30-6-1958 డిపాజిట్లు	...	రు. 38,00,96,415
వ్యాపారములోనున్న పూర్తి మొత్తం	...	రు. 46,05,11,811

విదేశీమారకములతోసహా అన్నివిధములైన బ్యాంకింగువ్యాపారములు జరుపబడును

లండన్ ఏజెంట్లు: వెస్ట్‌మినిస్టర్ బ్యాంక్ లిమిటెడ్.

న్యూయార్కు ఏజెంట్లు: ఫస్ట్ నేషనల్ సిటీబ్యాంక్ ఆఫ్ న్యూయార్క్.

డి. వి. పార్థసారథి, మేనేజరు.

నాలుగు మందులుగల 'అనాసిన్' తలనొప్పులు, జలుబులు, జ్వరము, వాళ్లునొప్పులనుండికు బాలా మంచిది

జ్ఞాపకముంచుకోండి! ఒక్కమందునే గలిగియుండే అంకిబాధా నివారణియైననూ వైద్యుని ఔషధ యోగమువలె వైజ్ఞానికంగా గూడి యున్న నాలుగు మందులను గలిగియున్నట్టి 'అనాసిన్' వలె మీకు వేగముగా సురక్షితమగు రూఢియైన బాధా నివారణను గలిగింప జాలదు కోట్లకొలదీ జనులు ఎరుగుదురు 'అనాసిన్' తలనొప్పులు జలుబులు, జ్వరము, పంటి నొప్పులు నొప్పులనుండి పూర్తియైన అతి శీఘ్ర బాధా నివారణకు చాలా మేలైనది 'అనాసిన్' ను గృహమందు ఎల్లప్పుడూ ఉంచుకోండి



GEOFFREY MANNERS & CO PRIVATE LTD REGISTERED USER

K 68 (R) TEL

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor S. SambhuPrasad.